# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,205 | పేజీలు -12 | ఆదివారం -24 - మే - 2026 | వెల రూ.2/-

PUBLSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.


ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


# తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ

**యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఉన్నతంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా ఈ ప్రాజెక్టులకు శ్రీకారం**

- ★ రూ. 99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఈ సందర్భంగా శంకుస్థాపనలు
- ★ రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం
- ★ హోమాలు, యాగాలు నిర్వహించడానికి ప్రత్యేక శాలలతో పాటు ఒక గోశాలను కూడా ఏర్పాటు
- ★ వేద పాఠశాలకు భూమిపూజతో పాటు రూ. 43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం



హైదరాబాద్: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో మిగతా.. 2లో



## 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు

- ఏఐ కాప్ రైటర్... యాప్ ను ఆవిష్కరించిన సజ్జనార్
- అందుబాటులోకి కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్
- 10కి పైగా భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం

## ట్రంప్‌పై ప్రతీకారం.. యుద్ధంలోకి 'దున్నపోతు'ను లాగిన ఇరాన్!



- బంగ్లాదేశ్‌లో ట్రంప్ పోలికలతో దున్నపోతు అంటూ వైరల్
- దాన్ని షేర్ చేసిన రష్యాలోని ఇరాన్ ఎంబసీ
- ట్రంప్‌తో పోల్చినందుకు తిండి మానేసిందంటూ సెటైర్



## మహానాడు పండుగలా జరపాలి.. అందరం కలిసికట్టుగా పనిచేయాలి

- ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు
- క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ
- 'స్త్రీ శక్తి మహానాడు' థీమ్‌తో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు
- మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం

అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా మిగతా.. 2లో

## చైనా బొగ్గు గనిలో ఘోర ప్రమాదం.. పేలుడు ధాటికి 82 మంది దుర్మరణం



- షాంక్సీ ప్రావిన్స్‌లోని లూషెన్యు బొగ్గు గనిలో ప్రమాదం
- కార్బన్ మోనాక్సైడ్ లీకై పేలుడు
- మరికొందరు కార్మికుల పరిస్థితి విషమం
- విషవాయువు అలముకోవడంతో రెస్క్యూ సవాలు
- ప్రమాదంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దిగ్భ్రాంతి

# 'బాధ్యతగా పని చేయకపోతే ఎలా'..?

**పచ్చదనం పెంచేందుకు 2.5 కోట్ల విత్తన బంతులు**

- అటవీశాఖ అధికారుల తీరుపై పవన్‌కల్యాణ్ ఆగ్రహం
- సజ్జల కుటుంబం ఆక్రమించుకున్న భూమిని వెనక్కి తీసుకొచ్చాం
- గ్రీన్ కవర్ 50 శాతం పెంచడానికి వారం రోజుల్లో ఏపీ గ్రీన్ సొసైటీ ఏర్పాటు చేయాలి



అమరావతి: 'రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ ఉండాలనే లక్ష్యంతో చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును కూడా ముందుకు తీసుకువెళ్లలేరా? మిగతా.. 2లో

# తెలంగాణలో భానుడి ఉగ్రరూపం..

**రానున్న నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండాలి**

- వడదెబ్బతో 34 మంది మృతి
- తెలంగాణలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాలులు
- వడదెబ్బ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 34 మంది మృతి
- కుమ్రం భీం జిల్లాలో రికార్డు స్థాయిలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- 18 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం భానుడి భగభగలతో అగ్నిగుండంలా మారుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నిప్పుల వర్షం కురుస్తుండగా, మిగతా.. 2లో

## ఒకవైపు ధరల వాత.. మరోవైపు కొరత భయాలు..?

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రకటించిన ఇండియన్ ఆయిల్



- కొన్ని రిటైల్ ఔట్‌లెట్లలోని సమస్యలు తాత్కాలికమేనని వెల్లడి
- పంటల సీజన్, ప్రైవేట్ బంకుల నుంచి కస్టమర్లు మారడమే డిమాండ్‌కు కారణమని వివరణ
- నేడు మళ్లీ పెరిగిన ఇంధన ధరలు
- అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదలే పెంపునకు కారణమని వెల్లడి



## రైతుల ఆత్మహత్యలపై సర్కారు బుకాయింపు

- తీవ్ర సంక్షోభంలో పంట కొనుగోళ్లు
- ధాన్యం సేకరణపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- ముఖ్యమంత్రి అండదండలు ఉండడంతోనే పోక్సో నిందితుడిని తొలుత అరెస్టు చేయలేదు: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో పంట కొనుగోళ్ల సంక్షోభం తీవ్రంగా ఉంటే.. దాన్ని పట్టించుకోకుండా ముఖ్యమంత్రితోపాటు మంత్రులంతా మిగతా.. 2లో




## సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అని పిలుపు

- అది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే.. ఇవిగో 11 నిదర్శనాలు
- చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని సభ
- వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన చంద్రబాబు
- వివేకా హత్య నుంచి అభివృద్ధిపై వేటు వరకు ప్రస్తావన

# రాష్ట్రంలో వైద్యరంగానికి రూ. 19,305 కోట్లు కేటాయించాం

**వాళ్లే అదృష్టవంతులు.. నా వరకు నేను ఆహార నియమాలు పాటిస్తాను**

- ★ చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ★ హారమే ఔషధం, వంటగది ఒక ఔషధశాల అని ఉద్ఘాటనన
- ★ ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ఆరోగ్య పథకం ప్రారంభం
- ★ నీటి సంరక్షణతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు,
- ★ పచ్చదనం పెరిగాయని వివరణ




అమరావతి: "ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, మిగతా.. 2లో

## మోదీతో మార్కో రూబియో కీలక చర్చలు.. అమెరికా రావాలని ఆహ్వానం

- నాలుగు రోజుల భారత పర్యటనలో రూబియో
- భద్రత, వాణిజ్యం సహా కీలక రంగాలపై చర్చ
- యుద్ధం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యం



ఢిల్లీ: నాలుగు రోజుల భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మిగతా.. 2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎంపీ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం నేతలు



కుత్బుల్లాపూర్ మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి )అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దండుగుల మైసయ్య , జాతీయ కార్యదర్శి మక్కల శేఖర్ , జాతీయ యువజన అధ్యక్షులు డా. లోకేష్ వేముల కలిసి వేశీ నరేందర్ రెడ్డిని, రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొన్నారు.వడ్డెర కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్పొరేషన్‌కు వెంటనే నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసాము. అదేవిధంగా వడ్డెర సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని బలంగా డిమాండ్ చేసాము.

## గిరిజన సొసైటీ చేపల చెరువులకు జోలికొస్తే ఊరుకునే లేదంటున్నా ఆదివాసి సంఘాలు

-తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోరగట్ల లక్ష్మణరావు.



ములుగు జిల్లా ఏటూరునాగారం (లోకల్ గైడ్) :- ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం షాపల్లి పంచాయతీ పరిధిలో గల పెద్ద చెరువులో ఆదివాసి గిరిజన సొసైటీ ద్వారా పెసా చట్టం ఆధ్వర్యంలో పేసా గ్రామ సభ తీర్మానం ద్వారా మత్స్యశాఖ కార్మికులకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గ్రామ సభ్యులకు ఇవ్వడం జరిగింది అట్టి చేపల పై అక్రమాలకు పాల్పడుతున్న ఎస్సీ గిరిజనేతరులను అధికారులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన కూడా ఆగని అక్రమాలు ఆదివాసి గిరిజన మత్స్యశాఖ సొసైటీకి తీరని దెబ్బ కొడుతున్నారు ఎస్సీ గిరిజనేతరులు అయితే ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక ఏటూర్ నాగారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి విషయంపై అధికారులు బాధ్యులను హెచ్చరించినా కూడా అధికారుల మాట లెక్కచేయకుండా మరల అవే రీతిలో చేసుకుంటూ ఇటు అధికారులు అన్న ఆదివాసి సంఘాలుఅన్న ఆగని అవినీతి గిరిజనేత్రలు చేస్తున్న అక్రమాలపై చేపల చెరువు సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు కోరగోట్ల లక్ష్మణ్ రావు మరియు ఉపాధ్యక్షులు యలం దేవేందర్, యాలం నారాయణ యాలం క్రాంతి కుమార్ పాయం సుబ్బు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మరల అధికారులకు మెమోర్న ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పలు చెరువులకు ప్రాజెక్టులకు వాగులకు పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా షాపల్లి పెద్ద చెరువు లో 30 వేల చాపలు పెద్ద చెరువులో పిచికారి చేయడం జరిగింది అట్టి చెరువులపై అన్ని రకాల ఐటిడిఏ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అనుమతులు ఉన్నప్పటికీ కూడా గిరిజనేతర్లు దౌర్జన్యంగా ఎటువంటి అనుమతులు లేకుండా అట్టి చెరువుల చేపలను పట్టుకోవడం జరిగింది ఆదివాసి మత్స్య శాఖ సొసైటీ ద్వారా సుమారు 30 వేల చేపలను అందులో పిచికారి చేయడం జరిగింది ప్రస్తుతం చెరువుల్లో సుమారు 11 టన్నుల 50 కిలోలు అక్రమంగా ఎస్సీ గిరిజ నేతలు పట్టుకోవడం జరిగింది ఇట్టి విషయంపై ఆదివాసుల సంఘాలు సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు అధికారులను కలిసి మెమోర్న ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల అధ్యక్షుడు యాలం దేవేందర్, తాడువాయి మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేశ్వర్లు వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స చంటి దొర కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు గుండ్ల పాపారావు మరియు పలు ఆదివాసి సంఘాల సభ్యులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 24 గంటల్లో హత్య కేసు ఛేదన.. దొంగతనం డ్రామా చేసిన నిందితురాలు చిన్న భార్య అరెస్ట్

కుటుంబ కలహాల నేపథ్యంలో హత్య.. బంగారం దాచిపెట్టి దొంగతనంగా చిత్రీకరణ -- వివరాలు వెల్లడించిన సీపీ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 23: హుస్నాబాద్ అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిదిలోని మంచినీళ్ళ బండ గ్రామంలో సంచలనం సృష్టించిన బోయిని రాజ్యలక్ష్మి అలియాస్ రాజవ్వ హత్య కేసును అక్కన్నపేట పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. మొదట దొంగతనం చేసి హత్య చేసినట్లు ప్రచారం జరిగిన ఈ ఘటనలో అసలు నిందితురాలు కుటుంబ సభ్యురాలేనని పోలీసులు తేల్చారు. కుటుంబ కలహాల నేపథ్యంలో చిన్న భార్య బోయిని రాధే పెద్ద భార్య రాజ్యలక్ష్మిని హత్య చేసినట్లు విచారణలో బయటపడింది. నిందితురాలిని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ వెల్లడించారు.పోలీసుల కథనం ప్రకారం.. మంచినీళ్ళ బండ గ్రామానికి చెందిన బోయిని కనకయ్య వ్యవసాయం, హమాలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఇద్దరు భార్యలు ఉండగా, ముగ్గురూ కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. ఈ నెల 21న కనకయ్య పని నిమిత్తం కట్కూర్ గ్రామానికి వెళ్లగా, రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి పెద్ద భార్య రాజ్యలక్ష్మిపై దాడి చేసి, మెడలోని 3.5 తులాల బంగారు పుస్తెల త్రాడును దోచుకెళ్లినట్లు సమాచారం అందింది. తీవ్రంగా గాయపడిన రాజ్యలక్ష్మిని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. కనకయ్య ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించగా, దొంగతనం జరిగినట్లుగా కనిపించిన పరిస్థితులపై అనుమానం వ్యక్తం చేశారు. విచారణలో కుటుంబ గొడవలే హత్యకు కారణమని తేలింది. పెద్ద భార్య రాజ్యలక్ష్మి తరచూ చిన్న భార్య రాధపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వేధించేదని, ఈ క్రమంలో 21వ తేదీ రాత్రి ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. రాజ్యలక్ష్మి నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న కర్రతో తలపై దాడి చేసి రాధ హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకుందని వెల్లడించారు.తాను చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు జిల్లాలో ఇటీవల జరుగుతున్న చైన్ స్నాచింగ్ ఘటనలను ఆసరాగా తీసుకుని, మెడలోని బంగారాన్ని దాచిపెట్టి, దొంగలు హత్య చేసినట్లుగా నాటకం ఆడిందని పోలీసులు తెలిపారు. అనంతరం ఇంటి బయటకు వచ్చి పెద్దగా కేకలు వేస్తూ దొంగతనం జరిగినట్లు ప్రచారం సృష్టించినట్లు గుర్తించారు.ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, నకిలీ ఫిర్యాదులు ఇచ్చి ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు రాత్రివేళల్లో అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేసుకోవడం, భద్రత కోసం కుక్కలను పెంచుకోవడం మంచిదని తెలిపారు.

## బగ్గు మంటున్న సూర్యుడు
## రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు పిట్టల్లారాల్తున్న జనాలు

అర్థ సెంచరీకి చేరువను పగటిపూట ఉష్ణోగ్రతలు

ఎండ వేడి వడగాలుల దాడి నిప్పుల కొలిమిలా రాష్ట్రం

ఈ పక్షం రోజులు ప్రజలు అత్యవసరం ఉంటేనే

మధ్యాహ్నం బయటికి రావాలి

ఆరోగ్య సహాయకులు కున గోవర్ధన్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :రాష్ట్రంలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు తీవ్రమైతున్న పరిస్థితులలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న పక్షం రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు హెచ్చరికలు జారీ చేస్తున్న సందర్భంగా ప్రతిక్షణం కీలకమని నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే (ప్రాణాలకు ప్రమాదం ) జరిగే అవకాశం ఉందని హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ సూచించారుచాలామంది హీట్ స్ట్రోక్ ను (వడదెబ్బ)సాధారణ నీరసం డీహైడ్రేషన్ అనుకుంటారు కానీ ఇది మెదడు గుండె మరియు కిడ్నీల(మూత్రపిండాల) పైన వేగంగా ప్రభావం చూపి అత్యవసర పరిస్థితిని సృష్టిస్తుంది ఈ నేపథ్యంలో సంకేతాలను ముందే గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించాలి లేదంటే ప్రాణాలకే ప్రమాదంనేటి నుండి రానున్న పక్షం రోజులు అధిక వేడిగాలులు ఎండ తీవ్రతలు ఉక్కపోతలు అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం మెండుగా ఉందని తెలిపారు ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత మొదలై మధ్యాహ్నమయేసరికి నిప్పుల కొలిమి తలపిస్తుంది మధ్యాహ్నం ప్రధాన రహదారులని జనసంచారం లేక కర్ఫ్యూ వాతావరణాన్ని తలపిస్తున్నాయి నిన్న రాష్ట్రవ్యాప్తంగా సగం జిల్లాల్లో 46 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి రాబోయే వారం రోజుల్లో50 డిగ్రీస్ ఉష్ణోగ్రత (హాఫ్ సెంచరీ) నమోదయ్య అవకాశాలు మెండుగా ఉన్నాయివడదెబ్బ రాకుండా పాటించవలసిన జాగ్రత్తలుతరచు వాటర్ కొద్దికొద్దిగ తాగుతూ ఉండాలి (దాహం వేసిన వేయకపోయినా ) మధ్యాహ్నం సమయంలో ఎండలో బయటకు వెళ్లడం మానుకోవాలి తప్పని పరిస్థితుల్లో (అనివార్యమైతేనే)బయటికి వెళ్ళవలసి వస్తే తలపాగా లేదా టోపీ మరియు కళ్ళకు సన్ గ్లాసెస్ ధరించాలి తేలికపాటి తెల్ల రంగు దుస్తులు ధరించాలి ఎక్కువ (అధిక)శారీరక శ్రమ చేయవద్దు కాఫీ టీ ఆల్కహాల్ తీసుకోవడం మానుకోవాలి పరగడుపున (కాళీ కడుపుతో) బయటకు వెళ్ళవద్దు కార్బోనేటెడ్ (తంసప్ పెప్సీ కోకోకోలా) మొదలగు ద్రావణాలకు దూరం ఉండాలివేసవికాలంలో ముఖ్యంగా నీటి శాతం అధికంగా ఉండే కర్బుజా వాటర్ మిలన్ జామ నిమ్మ కొబ్బరి నీళ్లు నిమ్మరసం ముఖ్యంగా నివాస ప్రాంతాలలో చల్లటి వాతావరణం సృష్టించుకోవాలి నీటి శాతం అధికంగా ఉండే తాజా కూరగాయలు ఆకుకూరలు భుజించాలి మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకపోవడం ఉత్తమం మరియు మజ్జిగ తరచు తాగుతూ ఉండాలివడదెబ్బ లక్షణాలుఎక్కువగా దాహం వేస్తుంది తలనొప్పి తల తిమ్మిరిగా అనిపించడం అసలు చెమటలు రాకపోవడం అలసట శరీరం ఎర్రగా మారటం బలహీనత మూర్చ అపస్మారక స్థితిలో నీళ్ల విరేచనాలు మూత్రం రాకపోవడం ప్రధానంగా కనిపిస్తాయివడదెబ్బకు గురైన వారు పాటించవలసిన నియమాలుఈట్ వేవ్స్ లో శరీరాన్ని కూలింగ్ చేయడమే కీలక ప్రక్రియ ఈట్ వేవ్స్ లో తొలి 5 నిమిషాలు చాలా కీలకం విపరీతమైన వేడి వల్ల గుండెపై భారం పెరుగుతుంది శరీరాన్ని చల్లపరచడానికి గుండె ఎక్కువ రక్తాన్ని పంపు చేయవలసి వస్తుందిచల్లని ప్రదేశంలో విశ్రాంతి ఇవ్వాలి చల్లని నీటితో శరీరాన్ని తుడవాలి మెడ సంకలు గజ్జలలో ఐస్ ప్యా క్ పెట్టాలి ఓ ఆర్ ఎస్ ద్రావణం లేదా నీరు త్రాగించాలి 108 వాహనానికి సమాచారం అందించి సమీప ఆసుపత్రికి తరలించాలి ప్రస్తుతము వేసవిదృష్ట యందు హీట్ స్ట్రోక్ సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులు అందుబాటులో ఉన్నాయివేసవి తీవ్రతకు ముఖ్యంగా వృద్ధులు(60 సంవత్సరాల పైబడిన వారు) చిన్నపిల్లలు (ఐదు సంవత్సరాల లోపల)గర్భిణీ స్త్రీలు దీర్ఘకాలిక వ్యాధులు(బీపీ షుగర్ గుండె జబ్బులు) గలవారు త్వరగా గురయ్యే అవకాశము ఉంది ముఖ్యంగా ఇటుక బట్టీలలో పనిచేసే కూలీలు ఉపాధి హామీ కూలీలు రోడ్డు రవాణా సంబంధించి న కార్మికులు రేకుల షెడ్లు లో నివసించే వారు వ్యవసాయ కూలీలు దినసరి కూలీలు విపరీతమైన సూర్యరశ్మి అలవాటు లేని వర్గాల వారు అసంఘటిత రంగ కార్మికులు వడదెబ్బకు ఎక్కువగా గురవుతుంటారు వడదెబ్బకు గర్భిణీ స్త్రీలు గురైతే బరువు(లో బర్త్ వెయిట్ )తక్కువ పిల్లలు కాన్పులు ముందుగానే కావడం గర్భస్రావాలు (అబార్షన్స్) మొదలగు అనర్థాలకు దారి తీసే అవకాశం ఉంది అని తెలిపారు హీట్ వేవ్స్/వడగాలులు రావటానికి ముఖ్య కారణం అర్బనైజేషన్ ఎలినో ఎఫెక్ట్ గ్లోబల్ వార్మింగ్ పారిశ్రామికరణ ముఖ్య కారణం వడగాలుల వల్ల జిడిపి (గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్) పైన తీవ్ర ప్రభావం ఉంటుంది కార్మికులు ఎక్కువ సమయం తీవ్రమైన ఎండల వల్ల పనిగంటలు/వర్కింగ్ అవర్స్ తగ్గి జిడిపి పడిపోతుంది 50% జిడిపి హీట్ వేవ్స్ ఎక్స్పోజర్ వర్కర్స్ నుండే వస్తుంది కాబట్టి ఎండలు తగ్గేవరకు బయట తిరగవద్దని వాతావరణ శాఖ హై అలర్ట్ జారీ చేసినందున ప్రజలు ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఉండాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు పై సూచనలు సలహాలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటూన్నారు

## దుబ్బాక ప్రభుత్వ ఐటీఐలో అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

మే 25 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం -- ప్రిన్సిపాల్ జి. కనకయ్య



దుబ్బాక (లోకల్ గైడ్) మే 23: దుబ్బాకలోనిప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ మరియు ఏటీసీ 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ జి. కనకయ్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఐటీఐ మరియు ఏటీసీలో అందిస్తున్న వివిధ ట్రేడ్లలో శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. సాంకేతిక విద్యతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ నెల 25వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఐటీఐ మరియు ఏటీసీలో ప్రవేశాలు పొందాలని సూచించారు. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్లు యాదగిరి, పిరాజి, రాజు, రవితేజ, సాయి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఆరోగ్య భరోసా.. 'సీఎంఆర్ఎఫ్'




లోకల్ గైడ్ ఖమ్మ' ?150 మంది లబ్ధిదారులకు రూ.44 లక్షల చెక్కులు పంపిణీ ?చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేత ఖమ్మం: కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు తన సిఫారసుతో మంజూరైన రూ.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, లబ్ధిదారుల దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి, అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులంతా ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆటో డ్రైవర్లు, కార్మికులకు అండగా ఉంటాంఅనంతరం వివిధ ఆటో అడ్డాలకు చెందిన వందమంది ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో కార్మికులందరికీ తమ ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమాల్లో. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, రంజిత్ నాయక్, సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ గోసు మధు, డీసీసీ సెక్రెటరీ రాంపుడి రోశయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మా రోశయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎస్డి. గౌస్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణా రెడ్డి, కేకేసీ జిల్లా అధ్యక్షులు విప్లవ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్, మల్లెల నాగేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, ఉమర్, ఎండి. గౌస్, మాజీద్, చెరుకుమల్లి రవి, దిరిశెల శ్రీనివాసరావు, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, ఉభయ జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడదెబ్బ మృతులకు రూ.4 లక్షల పరిహారం: పొంగులేటి



లోకల్ గైడ్' ఖమ్మం జవీ రేవంత్ సూచనల మేరకు వడదెబ్బ మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఉష్ణోగ్రతలపై సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. 16 మంది వడదెబ్బతో మరణించారని, ఆ ఫ్యామిలీలకు వేగంగా పరిహారం అందేలా చూడాలని ఆదేశించారు. కాగా వడదెబ్బతో ఎవరైనా మరణిస్తే పోస్టుమార్టమ్, పోలీసు రిపోర్ట్ను 24 గంటల్లో సమర్పించాలి. వీటి ఆలస్యంతో పరిహారం జాప్యం అవుతోంది.

## ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బయటకు వెళ్లొద్దు -

- దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హేమరాజ్ సింగ్



దుబ్బాక (లోకల్ గైడ్)మే 23:పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ సూచించారు. దుబ్బాక వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 25 నుంచి 30 రోజులుగా 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ, జ్వరాలు, డీహైడ్రేషన్ సమస్యలతో అనేక మంది ఆసుపత్రులకు వస్తున్నారని పేర్కొన్నారు.అత్యవసరం అయితేనే ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలని, ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత రాకుండా ఉండేందుకు కొబ్బరి నీళ్లు, మంచినీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం తరచుగా తీసుకోవాలని సూచించారు.వడదెబ్బ లేదా జ్వరాల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రిని సంప్రదించాలని, దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపారు.

## రైతులు ఎవరూ అధైర్యపడొద్దు: చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దౌల్తాబాద్ మండలంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల పరిశీలన.. సమస్యల పరిష్కారానికి ఆర్డీవోతో చర్చ



దౌల్తాబాద్ (లోకల్ గైడ్) మే 23:సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. దౌల్తాబాద్, శేరిపల్లి గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆయన, వడ్ల కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను కోరారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సిద్దిపేట ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడవద్దని చెరుకు శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, సర్పంచ్‌లు బండారు లాలూ, బొక్కల నాగరాజు, పెర్మండల్ నర్సింలు, నాయకులు శ్రీనివాస్, రమేష్, ఎర్రన్న, మల్లారెడ్డి, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న పసుపు, వరి రైతులు, ఎగుమతిదారుల అవగాహన సదస్సు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 23: వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, విదేశీ వాణిజ్య డైరెక్టర్ జనరల్ , 'జిల్లాను ఎగుమతి కేంద్రంగా' ప్రకటించిన కార్యక్రమానికి అవసరమైన చర్యలను అమలు చేయడానికి ఒక కాలపరిమితితో కూడిన ప్రచారాన్ని చేపడుతున్నారు. ఈ ప్రచారం 120 ప్రాధాన్య జిల్లాలను కవర్ చేస్తుంది, వాటిలో నిజామాబాద్ ఒకటి. కొత్త ఎగుమతిదారులను సృష్టించడం, ఎం ఎస్ ఎం ఈ ల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, జిల్లా స్థాయి ఎగుమతులను పెంచడం ద్వారా, డి ఈ హెచ్ కార్యక్రమం కింద వేసిన సంస్థాగత పునాది పనులను కొలవగల ఎగుమతి ఫలితాలుగా మార్చడమే ఈ ప్రస్తుత ప్రచారం యొక్క లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ నెల 26 న ఉదయం 09.30 గంటల నుండి నిజామాబాద్ కలెక్టరేట్‌లో మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమం ప్రధానంగా నిజామాబాద్ జిల్లాలో పసుపు ఉత్పత్తిని ఎలా పెంచాలనే అంశంపై దృష్టి సారిస్తుంది. ఈ-కామర్స్ 2026 ఎగుమతుల ప్రదర్శన, ట్రేడ్ కనెక్ట్ పోర్టల్, వరి, సోయాబీన్, మొక్కజొన్న మరియు పత్తి పంటల మార్కెట్ వైవిధ్యీకరణపై ప్రదర్శనలు ఉంటాయి. ఈ విషయమై డీజీఎఫ్‌టీ అధికారులు మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు ఈ సమావేశానికి హాజరై వారి అభిప్రాయాలు ఉత్పత్తి పెంచే సూచనలు చెప్పడం జరుగుతుంది. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్ నిజామాబాద్ జిల్లాలోని రైతులు మరియు ఎగుమతిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరాపార్క్, హైదరాబాద్‌సెంట్రింగ్ కార్మికులతో సాయంత్రం లోపు చర్చలు జరపాలి

రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే వాళ్లతో పాటు నేను ధర్నాలో కూర్చుంటగుంపు మేస్త్రీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలు ఆగమావుతున్నాయిఅందుకే గుంపు మేస్త్రీ హఠావో....తెలంగాణ బచావో అంటున్నాసెంట్రింగ్ కార్మికుల డిమాండ్లను పట్టించుకోకపోతే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టటం ఖాయంతెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఇందిరాపార్క్ వద్ద సెంట్రింగ్ కార్మికుల ధర్నాలో పాల్గొని వారికి మద్దతు తెలిపిన కవిత కవిత గారి కామెంట్స్హైదరాబాద్ లో అద్దాల మేడలు కనిపిస్తున్నాయంటే దానిలో సెంట్రింగ్ కార్మికుల కృషి ఎంతో ఉందితాళ్లు కట్టుకొని ప్రాణాలు పణంగా పెట్టి గాలిలో వేలాడుతూ మీరు పనిచేస్తున్నారు సెంట్రింగ్ కార్మికులు లేకుంటే అద్దాల మేడాలు ఉండవుకానీ బిల్డింగ్ లు నిర్మించే అగ్రిమెంట్ లో మాత్రం మీ పేరు పెట్టటం లేదు2 లక్షల రూపాయల పనికోసం మీరు వెళ్తున్నప్పటికీ మీతో పాటు 15 లక్షల రూపాయల మెటీరియల్ తీసుకెళ్తున్నారుకానీ మీ మెటీరియల్ కు కనీసం రక్షణ లేని పరిస్థితి ఉందిఈ గుంపు మేస్త్రీ వచ్చాక తెలంగాణ అందరి పరిస్థితి ఆగమవుతోందిఅందుకే గుంపు మేస్త్రీ హఠావో...తెలంగాణ బచావో అంటున్నాహైడ్రా వచ్చిన తర్వాత నోటీసులు లేకుండా ఇళ్లు కూలగొడుతున్నారుదీంతో సెంట్రింగ్ పనిచేస్తున్న మీకు ఆ ఇళ్లు కూల్చే సమయంలో మీ మెటీరియల్ నష్టపోతున్నారుదీనికి ఇంటి యాజమాని గానీ ప్రభుత్వం గానీ మీకు పరిహారం ఇవ్వటం లేదు86 చోట్ల సెంట్రింగ్ కార్మికులు, కాంట్రాక్టర్లు పదిరోజులుగా పని బంద్ చేశారుకానీ మీ దగ్గర ఉన్న కూలీలను మీరు సాధుతున్నారుమీరు చూపిస్తున్న మానవత్వాన్ని ఈ ప్రభుత్వం కూడా చూపించాలిమీరు చూపించే మానవత్వానికి చేతులెత్తి మొక్కుతున్నాఈ సాయంత్రం వరకు సెంట్రింగ్ కార్మికులను ప్రభుత్వం చర్చలకు పిలవాలివాళ్లు అడుగుతున్న వాటిలో గొంతెమ్మ కోరికలు ఏమీ లేవు12 అంశాలతో చాలా చిన్న విషయాలే అడుగుతున్నారువారికి ఈఎస్ఐ కార్డులు, స్క్వేర్ మీటర్ కు 51 రూపాయలు, కార్మికులు చనిపోతే ఇచ్చే డబ్బులు పది నుంచి 20 లక్షలు అడుగుతున్నారు వాళ్లు అడిగే అన్ని డిమాండ్లు కూడా సహేతుకమైనవే. వాటికి మేము మద్దతు తెలుపుతున్నాం ఇప్పుడు మేస్త్రీలు స్క్వేర్ ఫీట్ కు 4 వందలు అడుగుతున్నారని చెబుతున్నారుదానిలో సెంట్రింగ్ కార్మికుల వాటా ఎంతో కూడా చెప్పాలి?మేస్త్రీలో చేతిలో ఎట్టి పరిస్థితుల్లో మీ జుట్టు ఉండకూడదుతెలంగాణ రక్షణసేన అధికారంలో వచ్చిన తర్వాత మీ అన్నిడిమాండ్లను తీరుస్తాం186 చోట్ల వెయ్యి నుంచి 2 వేల గజాల స్థలం మీకు ఇస్తాంప్రతి మండలంలో సెంట్రింగ్ కార్మికుల సంఘాలు ఏర్పాటు కావాల్సి ఉందిహైదరాబాద్ నిర్మాణంలో మీరు పాత్ర కీలకం. మీ అడుగులో అడుగునవుతా రెండు రోజుల్లో మీ సమస్యలతో పరిష్కారం చూపకపోతే నేను కూడా మీతో పాటు వచ్చి ధర్నాలో కూర్చుంటాఎన్ని రోజులైనా సరే మీ సమస్య తీరే వరకు ప్రభుత్వం ఒత్తిడి పెంచుతా సెంట్రింగ్ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోతే వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మీకు కర్రు కాల్చివాత పెడతారు

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో రూపాయలు 99. 55 కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ అనుబంధ అభివృద్ధి పనులు శంకుస్థాపన.

రూ.43.79 కోట్లతో వేద పాఠశాల కు.రూ.9.86 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండప నిర్మాణానికి. రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి పైకప్పు నిర్మాణానికి.

రూ.1.43 కోట్లతో రథశాల వైపు మూడవీధులకు మెట్ల నిర్మాణానికి. రూ.43.12 కోట్లతో దీక్షాపల్ల సదనం నిర్మాణానికి శంకుస్థాపన.

మొదటగా కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి పర్యవేక్షణలో వేదన మంత్రాల మధ్య వేద పాఠశాలకు భూమి పూజ..

ఆలయానికి సంబంధించి అనుబంధ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మే 23 (లోకల్ గైడ్)యాదాద్రి భువనగిరి జిల్లా ,యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ.99.55 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనునున్న ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు రాష్ట్ర



ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు.రూ.43.79,కోట్లతో వేద పాఠశాలకు ,రూ.9.86 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి ,రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి పై కప్పు నిర్మాణానికి ,రూ.1.34 కోట్లతో రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి రూ.43.12 కోట్లతో దీక్షాపరుల సదనం నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ముందుగా కామ కోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి పర్యవేక్షణలో వేదమంత్రాల మధ్య వేద పాఠశాలకు భూమి పూజ నిర్వహించారు.అనంతరం ఆలయానికి సంబంధించిన అనుబంధ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. 15 ఎకరాల విస్తీర్ణంలో 1,40,000 చదరపు అడుగులలో మూడు దశలలో వేద పాఠశాలను నిర్మిస్తున్నారు. మొదటిది దశలో వేద పాఠశాల నిర్మాణం చేపట్టనున్నారు. 500 మంది వేద విద్యార్థులకు విద్యానభ్యసించే అవకాశం కలుగుతుంది. వేద పాఠశాలలో విద్యార్థులకు ఆకామడేషన్ తో పాటు, నివాస భవనాలు, డైనింగ్ హాల్ నిర్మాణం కూడా చేపడుతున్నారు.అంతేకాక పక్కనేయజ్ఞశాల, యాగశాలల నిర్మిస్తున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుట్ట సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి ,ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి , దేవాదాయ శాఖ సెక్రటరీ శైలజ రామయ్యర్ దేవాదాయ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ధార్మిక సలహాదారు,రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు ఉన్నారు.

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా భుజంగరావు

బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 23 : నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా వి.భుజంగరావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నియామక ఉత్తర్వులు వెలువరించగా, శనివారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ కు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ భుజంగరావును వివిధ శాఖల జిల్లా అధికారులు కలిసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను నిర్ధేశిత గడువులో పూర్తి చేయాలి..

--- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ...



వనపర్తి లోకల్ గైడ్ మే 23: (అంబటిస్వామిప్రతినిధి)వనపర్తి జిల్లా కేంద్రంలో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డితో కలిసి శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపూర్‌లో రూ.7.50 కోట్ల (రూ.5 కోట్లు ఇప్పటికే మంజూరు కాగా, అదనంగా మరో రూ. 2.50 కోట్లు) వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా సమాఖ్య భవనాన్ని ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ భవన నిర్మాణానికి సంబంధించిన ఇంజినీరింగ్ మ్యాప్‌ను పరిశీలించి, జరుగుతున్న నిర్మాణ పనులను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనం వద్ద నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్మించాలని, అలాగే కాంపౌండ్ వాల్ , ఎలివేషన్ పనులను ఆకర్షనీయంగా, నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.భవన నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న వారికి ఇంటి స్థలాలు అందజేస్తామని ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి హామీ ఇచ్చారు. అలాగే భవన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వారితో పాటు పంచాయతీ రాజ్ ఈ ఈ విజయ్ మోహన్, డి ఈ లక్ష్మి నారాయణ, ఏ ఈ భాస్కర్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు.

పార్టీ శ్రేణుల సమక్షంలో క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్.

పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మే 23.( లోకల్ గైడ్).రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోఎమ్మెల్సీ కేతావత్ శంకర్,నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్ పాల్గొని పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేదల పెన్నిధి అని కొనియాడారు .నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడతారని అన్నారు ..జిల్లా అభివృద్ధి కోసం, అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు .మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలువురు కార్పొరేటర్లు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అభిమానులు, ఫ్రూట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు .నల్గొండ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో మంత్రి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు,మాజీ జడ్పీటీసీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం యువతకు కల్పిస్తున్న ఉపాది అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి...

-- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి..

వనపర్తి లోకల్ గైడ్ మే 23: (అంబటి స్వామి ప్రతినిధి): ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చెప్పారు . శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా మే 1వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వనపర్తి జిల్లా నుంచి జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన 17 మందికి ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన యువతకు కలెక్టర్, ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా, యువజన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కలెక్టర్ మరియు ఎమ్మెల్యే ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు.అదే విధంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు ఎంతో అవసరమని, ఫిట్‌నెస్‌ను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా మార్చుకోవాలని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పర్యాటకశాఖ కు సంబంధించిన బ్రాండింగ్ కిట్లను కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరు గ్రామ సెక్రటరీపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గ్రీవెన్స్ డేలో బాధితుల ఆవేదన

దళితులపై వివక్ష చూపుతున్న సెక్రటరీ

మధిర':లోకల్ గైడ్ :ఇల్లూరు గ్రామపంచాయతీలో దళితులపై వివక్ష కొనసాగుతోందని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు చేశారు. గ్రామ సెక్రటరీ అగ్రకులాల వారికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ, దళితుల సమస్యలను పట్టించుకోవడం లేదని బాధితులు ఆరోపించారు.అగ్రకులాలకే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలుప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు కాకుండా, కొందరు అగ్రకులాల వారికి మాత్రమే చేరుతున్నాయని గ్రామస్తులు మండిపడ్డారు. పేద ప్రజలు కార్యాలయానికి వెళ్లినా వారి దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు.అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామపంచాయతీగ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు కేవలం కొందరి ఇళ్ల వరకే పరిమితమయ్యాయని ఆరోపించారు.దళితవాడలో కనీస సౌకర్యాలే లేవుదళితవాడలో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. కానీ అగ్రకులాల ప్రాంతాల్లో మాత్రం ప్రత్యేకంగా పనులు చేపడుతున్నారని విమర్శించారు.సమయపాలన పాటించని కార్యదర్శిగ్రామ సెక్రటరీ కార్యాలయానికి సమయానికి రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.రైళ్ల రాకపోకలే ఉద్యోగ టైమ్ టేబుల్సెక్రటరీ కార్యాలయ సమయాలను కాకుండా రైళ్ల రాకపోకలను బట్టి వస్తున్నారని గ్రామ ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీంతో ప్రజలు గంటల తరబడి కార్యాలయం ఎదుట వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్గ్రీవెన్స్ డేలో కలెక్టర్‌ను కలిసి గ్రామ పరిస్థితిని వివరించిన బాధితులు, వెంటనే విచారణ జరిపి సంబంధిత సెక్రటరీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో జరుగుతున్న వివక్ష, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు.ప్రజల్లో తీవ్ర ఆగ్రహంప్రభుత్వం సమానత్వ పాలన అంటున్నప్పటికీ, ఇల్లూరు గ్రామంలో మాత్రం దళితులకు న్యాయం జరగడం లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో పారదర్శక పాలన తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## వంగూరి వాచకం -నవరత్నాలు

1. ఉన్నత స్థానం
పొందాలంటే చేయాలి శ్రమ
ఉన్న అనుమానం
పోవాలంటే తొలగాలి భ్రమ.

2.బహుమోజు పెరుగుతుంది
విలాసాల కోసం
బరితెగించి చేస్తున్నారు
స్వదేశానికి మోసం.

3.వడపోసి
తాగాలి నీరు
ట్రూ కాలర్ చూసి
ఎత్తాలి ఫోను.

4.అశలు
పూసిన పూలు
ఈర్ష్యలు
రాలిన పూలు.

5.నీడనివ్వలేనందుకు
బాధపడేను తాటి చెట్టు
శ్రమించి ముంజల రూపాన
చల్లదనాన్ని తెచ్చిపెట్టు.

6.మారింది
వార్ తీరు
మారంది
వారి తీరు.

7.లవ్ మ్యారేజ్ కాదని
ఎలా చేస్తావు ఫీలింగ్
కల్పిస్తుందిగా అన్ని
ప్రీ వెడ్డింగ్ షూటింగ్ .

8.నీళ్ల వేగంతో
విద్యుత్తు
కాళ్ళ వేగంతో
కసరత్తు

9.వల్ల కాదంటూ
వదలకు ప్రయత్నం
ఉప్పునీటి సంద్రంలో సైతం
పుట్టునుగా రత్నం.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్



వనపర్తి లోకల్ గైడ్ మే 23 : (అంబటి స్వామి ప్రతినిధి) : వర్ష సూచన నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోని , జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ అధికారుల ను ఆదేశించారు..శనివారం ఆయన వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే వీపనగండ్ల గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలను, తూకం ప్రక్రియను పరిశీలించి అధికారులకు, రవాణా కాంట్రాక్టర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షం పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచి, ధాన్యం రాశు లపై కప్పి ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేందుకు తగినన్ని లారీలను, వాహనాలను వెంటనే ఏర్పాటు చేయాలని వాహన కాంట్రాక్టర్లను గట్టిగా ఆదేశించారు. రవాణాలో ఎలాంటి ఆలస్యాన్ని సహించేది లేదన్నారు. వీపనగండ్ల గోదామును పరిశీలించిన ఆయన, వాహనాల అన్‌లోడింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి తహసీల్దార్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గోదాముకు వచ్చే వాహనాలకు క్రమపద్ధతిలో టోకెన్లు జారీ చేసి, టోకెన్ నంబర్ల ప్రకారమే అన్‌లోడింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. గోదాముల్లో ధాన్యపు బస్తాల అన్‌లోడింగ్, స్టాకింగ్ పనుల కోసం అవసరమైన సంఖ్యలో హమాలీలను (కార్మికులను) , అవసరమైన ఇతర పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని గోదాము నిర్వాహకులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## రెవెన్యూ--ఇరిగేషన్ శాఖల సమన్వయంతో ప్రాజెక్టులు వేగవంతం,

సాగునీటి ప్రాజెక్టులకు భూ సేకరణ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి,

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలో అమలవుతున్న ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రాజెక్టుల ఇంజినీర్లు, అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి ప్రాజెక్టు వారీగా వివరాలు ఆరా తీశారు. ఏ ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరం, ఇప్పటివరకు ఎంత భూమి సేకరించబడింది, ఇంకా ఎంత భూమి సేకరించాల్సి ఉంది అనే అంశాలపై పూర్తి గణాంకాలతో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణలో జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలు, రైతుల అభ్యంతరాలు, కోర్టు కేసులు, పరిహారం చెల్లింపుల స్థితి వంటి అంశాలను కూడా సమగ్రంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా పనులు వేగవంతం చేయాలని, భూ సేకరణ అనేది ఏ ప్రాజెక్టు పురోగతికైనా కీలకమైన దశ అని, భూ సేకరణ దశలో చిన్నపాటి ఆలస్యం జరిగినా మొత్తం ప్రాజెక్టు పనులపై ప్రభావం పడే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. అందుకే ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక సమన్వయ బృందాలను ఏర్పాటు చేసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని కలెక్టర్ ఆర్డీవో లకు సూచించారు. రైతులతో సానుకూల చర్చల ద్వారా భూసేకరణను వేగవంతం చేయాలని, వారికి చట్టప్రకారం న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రాజెక్టుల పురోగతిని మరింత వేగవంతం చేయడానికి రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వారం పురోగతి నివేదికలు సమర్పించాలని, పెండింగ్ సమస్యలను స్థాయివారీగా సమీక్షించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో వేలాది ఎకరాల భూమికి సాగునీరు అందుబాటులోకి వచ్చి వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖల ఎస్సీలు పార్థసారథి, సత్యనారాయణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఆర్డీవోలు సురేష్ బాబు , జనార్దన్ రెడ్డి, యాదగిరి బన్సీలాల్ తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో డ్రగ్స్‌పై ఉక్కుపాదం.. 61 కేసులు నమోదు..154 మంది అరెస్ట్


-సైబరాబాద్ (ఎస్ఓటి) డిసిపి శోభన్ కుమార్




సైబరాబాద్, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్వోటీ బృందాలు, లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలిసి ఎన్‌డీపీఎస్ చట్టం కింద మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నాయి. 2026 ఏప్రిల్ 1 నుండి మే 22 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో మొత్తం 61 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 154 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ దాడులలో సుమారు రూ.3,69,21,200 విలువైన మాదక ద్రవ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఇంటెలిజెన్స్ ఆధారిత చర్యలు కొనసాగుతున్నాయని, సంప్రదాయ, సింథటిక్ డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని సైబరాబాద్ ఎస్వోటీ డీసీపీ శోభన్ కుమార్ తెలిపారు. డ్రగ్స్ సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయండి :శేరిలింగంపల్లి జోన్ ఇన్‌స్పెక్టర్– 8712680370, కూకట్‌పల్లి జోన్ ఇన్‌స్పెక్టర్– 8712663348, కుత్బుల్లాపూర్ జోన్ ఇన్‌స్పెక్టర్– 8712663660,

## “సంభాషణతోనే మానసిక ఆరోగ్యం”.. ‘కాఫీ విత్ ఎ కాప్’ రెండో ఎపిసోడ్ విజయవంతం

-యువతతో పోలీసుల మమేకం..మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించిన సైబరాబాద్ పోలీసులు



సైబరాబాద్, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన “కాఫీ విత్ ఎ కాప్” రెండో ఎపిసోడ్ యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే వేదికగా నిలిచింది. “మెంటల్ వెల్నెస్ బిగిన్స్ విత్ కవర్లేషన్” అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీ ఎస్సీ) డైరెక్టర్ (స్ట్రాటజిక్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ రష్మి శ్రీవాస్తవ నిర్వహించారు.16 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత పాల్గొని, పోలీసులతో స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమంలో మహిళా, బాలల భద్రత విభాగం డీసీపీ కె.సృజన పాల్గొని, కఠిన పరిస్థితులలో లక్ష్యసాధన, మానసిక సమతుల్యత, కుటుంబ బంధాల ప్రాధాన్యతపై యువతకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. రెడ్ ఫ్లాగ్–గ్రీన్ ఫ్లాగ్ వంటి ఇంటరాక్టివ్ కార్యక్రమాలు, డంబ్ చరేడ్స్ ద్వారా యువత మానసిక ఆరోగ్యంపై తమ భావాలను వ్యక్తపరిచారు. చివరగా పాటలతో కార్యక్రమం ముగిసి, పరస్పర అవగాహన, ఆత్మీయతకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది. ప్రతి నెలా కొత్త అంశాలతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## అమీన్పూర్, బీరంగూడలో రూ.3.66 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-జీఎంఆర్ నాయకత్వంలో డివిజన్లను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం..తుమ్మల పాండురంగా రెడ్డి



సైబరాబాద్, మే 23 (లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని అమీన్పూర్, బీరంగూడ డివిజన్ ల పరిధిలోని వివిధ కాలనీలలో రూ.3 కోట్ల 66 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..ఎమ్మెల్యే జీఎంఆర్ నాయకత్వంలో అమీన్పూర్, బీరంగూడ డివిజన్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, మహాదేవ్ రెడ్డి, మంజుల ప్రమోద్ రెడ్డి, బిజిలి రాజు, నవనీత్ జగదీష్, కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, చౌటకురి మహిపాల్ రెడ్డి, యునూస్, సీనియర్ నాయకులు దాసు యాదవ్, శేఖర్, అంజి, భాస్కర్ రెడ్డి, లింగం గౌడ్, జ్ఞానేశ్వర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి 100 రోజుల ప్రగతి నివేదిక విడుదల

-పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. కమిషనర్ జి.సృజన



సైబరాబాద్, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) ఏర్పాటైన తర్వాత తొలి 100 రోజులలో పారిశుధ్యం, పౌర సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ, హరితహారం, ఫిర్యాదుల పరిష్కారంపై విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టినట్లు కమిషనర్ జి.సృజన తెలిపారు. 11 ఫిబ్రవరి 2026న ఏర్పాటైన సిఎంసి, 2026 మే 22 నాటికి తొలి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రగతి నివేదికను విడుదల చేసింది. “ప్రతిరోజూ ఒక వార్డు” కార్యక్రమం ద్వారా కమిషనర్ స్వయంగా వార్డులను సందర్శిస్తూ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి, మై కూర్ యాప్, వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి వేగంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్య డ్రైవ్‌లు, కాలువల పూడికతీత, చెరువుల శుభ్రత, ఆక్రమణల తొలగింపు, రహదారుల మరమ్మతులు, దోమల నివారణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. సైబరాబాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ ద్వారా పఠాన్ చేరు నుంచి మణికొండ వరకు 22 కిలోమీటర్ల పరిధిలో 953 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. అదేవిధంగా ఎల్ఈడి వీధి దీపాలు, ఈవి ఛార్జింగ్ స్టేషన్ లు పార్కుల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ, మహిళా స్వయం ఉపాధి కార్యక్రమాలు, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో సైబరాబాద్‌ను స్వచ్ఛమైన, పచ్చని, సాంకేతిక ఆధారిత ప్రజా అనుకూల నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కమిషనర్ తెలిపారు.

## మియాపూర్ మయూరి నగర్‌లో ఏఐ ఇంటిగ్రేటెడ్ సీసీ కెమెరా వ్యవస్థ ప్రారంభం

-ప్రజల భద్రతకు ఆధునిక సాంకేతికతతో ముందడుగు

-పోలీసు శాఖ, వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త చర్య




శేరిలింగంపల్లి, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పరిధిలోని మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యాధునిక ఏఐ ఇంటిగ్రేటెడ్ సీసీ కెమెరా వ్యవస్థను ఘనంగా ప్రారంభించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, కాలనీలో శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరా వ్యవస్థను ప్రముఖ అతిథులు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకేపూడి గాంధీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేష్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రీతిరాజ్, మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. వీరితో పాటు మియాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హాజరై కెమెరా వ్యవస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..ఆధునిక సాంకేతికతను వినియోగించి కాలనీలలో భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు అనుమానాస్పద కదలికలను గుర్తించడంలో, నేరాల నివారణలో, అత్యవసర పరిస్థితులలో పోలీసులకు వేగంగా సమాచారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మయూరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ..కాలనీలో నివసించే ప్రజల రక్షణ కోసం ఈ ఆధునిక సీసీ కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని భద్రతా చర్యలు చేపట్టి మయూరి నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు, పోలీసు శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ -2025 లో పథకాలు సాధించిన క్రీడాకారుల సన్మానం



ఇంట్రామ్యూరల్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు మోడల్స్, సర్టిఫికెట్లపంపిణీ.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక” -- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పది (10) ముఖ్య అంశాలపై ఈ నెల 18 నుంచి 23వ తేదీ వరకు యూత్ అండ్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో “ఉద్యోగ సాధన -- ప్రతిభకు అవకాశాల కల్పన” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ఎంపికైన అభ్యర్థులకు ప్రజాప్రతినిధుల సమక్షంలో నియామక ఉత్తర్వులను అందజేశారు.అదేవిధంగా 2వ ఎడిషన్ సీఎం కప్ -- 2025లో పతకాలు సాధించిన క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులను ఘనంగా సన్మానించారు. ఇంట్రామ్యూరల్ క్రీడా పోటీలలో విజేతలైన స్పోర్ట్స్ డే పతక గ్రహీతలను కూడా అభినందించి, వారికి మెడల్స్ మరియు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 600 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి , అదనపు కలెక్టర్ లు కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిశ్రమల కేంద్రంజిల్లా యువజన, క్రీడాల అధికారి స్వర్ణలత, అదనపు డైరెక్టర్ శ్రీకాంత్, జీఎం డీఐసీ , క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోచ్‌లు, సిబ్బంది, కళాశాల విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## వేసవిలో పశువులకు వడదెబ్బ ముప్పు.. రైతులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి:

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. గోపాల కృష్ణ మూర్తి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 23: వేసవిలో ఎండల తీవ్రత పెరగడంతో పశువులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉంటుందని సిద్దిపేట జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా.టి. గోపాల కృష్ణ మూర్తి తెలిపారు. నోరులేని మూగజీవాల సంరక్షణలో రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పశువులకు ఎల్లప్పుడూ పరిశుభ్రమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలని, వేసవిలో సాధారణ రోజుల కంటే ఎక్కువగా నీరు తాగుతాయని పేర్కొన్నారు. రోజుకు కనీసం మూడు నుంచి నాలుగు సార్లు నీరు అందించాలని సూచించారు.పశువుల షెడ్లపై తాటి కమ్మలు లేదా గడ్డి కప్పడం ద్వారా వేడి తగ్గుతుందని తెలిపారు. షెడ్ల చుట్టూ గోనె సంచులు కట్టి వాటిని నీటితో తడపడం వల్ల లోపలి వాతావరణం చల్లబడుతుందని చెప్పారు. గాలి సరిగా ఆడేలా చూడాలని, వీలైతే ఫ్యాన్లు లేదా కూలర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎండ తీవ్రత అధికంగా ఉండే మధ్యాహ్న సమయంలో పశువులను బయటకు వదలకుండా ఉదయం లేదా సాయంత్రం వేళల్లో మేతకు పంపాలని తెలిపారు. పచ్చి మేత ఎక్కువగా ఇవ్వడంతో పాటు రోజుకు రెండు సార్లు చల్లని నీటితో పశువులను కడగాలని సూచించారు. దాణాలో ఖనిజ లవణాల మిశ్రమాలను కలపడం ద్వారా పశువుల శక్తి పెరుగుతుందని వివరించారు.వడదెబ్బ తగిలిన పశువుల్లో నోటి వెంట లాలాజలం కారడం, వేగంగా శ్వాస తీసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అలాంటి సమయంలో వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి పశువైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంచార పశు వైద్యశాల 1962 సేవలను వినియోగించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## కూలీలకు అన్నినవసతులు కల్పించాలి ఉపాధి పనులను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట మే 23: ఉపాధి కూలీలకు అన్ని వసతులు కల్పించా లనీ జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు.నారాయణ పేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్ర సమీపంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉట్కూర్ సమీపంలో ఫీడర్ ఛానెల్ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ ఉపాధి కూలీలతో మాట్లాడారు. వేసవి దృష్ట్యా కూలీలు ఉదయం 5:30 వరకు పనికి రావాలని, ఎండ తీవ్రత పెరిగే లోపు మళ్ళీ తిరిగి ఇంటికి వెళ్లవచ్చని కూలీలకు ఆమె సూచించారు. రోజుకు ఎంత కూలీ పడుతుందని వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు కనీస వసతి సదుపాయాలు కల్పించాలని, తాగునీరు తరచూ తీసుకునేలా కూలీలకు చెప్పాలని ఏ పీ వో కు తెలిపారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఉపాధి కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉట్కూర్ పెద్ద గ్రామ పంచాయతీ అని, ఉపాధి హామీ పనికి కనీసం 150 మంది అయినా ఉండా లని ఏ. పీ.వో ను ఆదేశించారు. మండలంలోని వల్లంపల్లి, బిజ్వార్, నాగిరెడ్డి పల్లి గ్రామాల్లో ఉపాధి పనులలో కూలీల సంఖ్య చాలా తక్కువ ఉందని, సోమవారం నుంచి కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ కు సూచించారు. ఉపాధి హామీ పనులు, కూలీల సంఖ్యా వివరాల రోజువారీ నివేదికను తనకు పంపించాలని కలెక్టర్ డిఆర్డిఏ వెంకట్ రాములు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ రేణుకా భరత్, ఎంపీవో,ఏ పీ వో తదితరులు పాల్గొన్నారు.

## తాళంకిరిలో 20 లక్షలతో సి సి రోడ్లు పనులు ప్రారంభం.



నారాయణపేట మే 23: మాగనూరు మండలం తాళం కేరి గ్రామానికి ఏకగ్రీవమైనందుకు 20 లక్షల రూపాయలను మంత్రి శ్రీహరి మంజూరు చేసిన నిధులతో శనివారం మాగనూరు మండల కాంగ్రెస్అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బన్నమ్మ ,నర్సింలు, మండల నాయకులు శివరాంరెడ్డి నేరేడుగం దొడ్డి సర్పంచ్ వెంకటప్ప, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్య క్షుడు నరసింహ నాయకులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొని 20 లక్షల నిధులతో సి సి రోడ్లు మంజూరు చేసినందుకు మంత్రివ వాకిటి శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు.

## తహసీల్దార్ ను సన్మానించిన సర్పంచులు



నారాయణపేట మే 23: మగనూరు మండల నూతన తహసీల్దార్ రహమాన్ ను శనివారం మండల సర్పంచు లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అలాగే మాగ్రామ ప్రజలు ఎవరైనా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసు కోవాలని తహశీల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మందిపల్లి సర్పంచ్ రఘు ,అమ్మపల్లి సర్పంచ్ నరసిం హులు, గురవలింగంపల్లి సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ,తది తరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొంది నైపుణ్యం సాధించాలి మనోహర్ గౌడ్



నారాయణపేట మే 23:సమ్మర్ క్రికెట్ క్యాంపు ను సద్వినియోగం చేసుకుని నైపుణ్యం సాధించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్ గౌడ్ అన్నారు.నారాయణపేట లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు ఈ శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకునే క్రీడా నాపుణ్యాన్ని మెరుగు పరుచుకుని జాతీయ స్థాయిలోరాణించాలని కోరారు. క్రీడాకారులకు స్నాక్స్ అందించారు.ఈ కార్య క్రమంలో సమర్ క్యాంప్ ఇంచార్జ్ రమణ , కోచ్ అజయ్, ప్రవీణ్ మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## జూన్ 20న మెగా అదాలత్ లో పెండింగ్ కేసులను పరిష్కరించాలి

### జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ బోయ శ్రీనివా సులు.




నారాయణపేట మే 23:వచ్చేనెల జూన్ 20న జరిగే మెగా అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని నారాయణపేట జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు అన్నారు.శనివారం జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో జూన్ 20న శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబ డునని న్యాయమూర్తులకు, పోలీస్ అధికారులకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించా లని ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరిం చాలని ఆదేశించారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారు లు సద్వినియోగం చేసుకుం టే కేసులు త్వరగా పరిష్కార మై సత్వర న్యాయం అందు తుందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకో వాలి తెలిపారు. పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగ తనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్, క్రిమినల్ కాంపౌండ్డ బుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఎం ఐ ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసుల గురించి ఆరాదీశారు.అలాగే ఎం బి డబ్ల్యూ కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండిం గ్ లో ఉంటే త్వరగా ఎంక్వ యిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయ మన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొనెల తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడమని న్యాయమూర్తులకు,పోలీస్ అధికారులకు సూచించారు. రాజీమార్గం ద్వారా 80 నుంచి 95 శాతం వరకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారు లకు సూచించారు. కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి సాయి మనోజ్ , జూనియర్ సివిల్ జుడ్గే కె అవినాష్, పోలీస్ అధికారులు, కోర్ట్ పోలీసులు పాల్గొన్నారు.

## 25 నా ప్రజాపాలన మహిళా వారోత్సవాలు

నారాయణపేట మే 23: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25న మహిళా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి రాజేందర్ గౌడ్ తెలిపారు. సందర్భంగా ఈ నెల 25వ తేదీ ఉదయం 8:30 గంటల నుండి పోషణ కార్యక్రమం లో భాగంగా నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపం లో ఉన్న పోలేపల్లి ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి పోషణ కార్యక్రమం నిర్వహించబ డనని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాస్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాల తయారీ ప్రదర్శన,తల్లులు, తండ్రులు, అంగన్ వాడీ టీచర్లు, ఆయాల మధ్య వంటల పోటీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు.సమతుల్య ఆహారంపై అవగాహన కల్పించడం,ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పాటించడం,జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండడంపై సామూహిక పోషకాహార అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఆరోగ్య శాఖతో సమన్వ యం చేసుకొని గర్భిణీ స్త్రీలకు రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, సీడీపీఓలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు నిర్దేశించిన సూచనల మేరకు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

## బెజ్జంకి మండల కేంద్రంలో “ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా” నినాదంతో కరపత్ర ఆవిష్కరణ



బెజ్జంకి, (లోకల్ గైడ్) మే 23:బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సామాజిక న్యాయం, రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా “ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా” అనే నినాదంతో దీజ, రాజ, గూ-జీూజ ఆధ్వర్యంలో జూన్ 5న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.ఈ సభకు సంబంధించిన కరపత్రాన్ని దీజ, రాజ, గూ-జీూజ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కులాల వారీ జనాభా లెక్కల ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూన్ 5న సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణంలో జరిగే ఈ సభకు దీజ, రాజ, గూ-జీూజ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీూజ జిల్లా నాయకులు బోయిని సదన్ మహారాజ్, మహంకాళి సురేష్, కట్ల అంజిబాబు, బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఉపసర్పంచ్ దూమాల మహేష్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఐలేని శ్రీనివాసరెడ్డి, స్వేరో నాయకులు బొర్ర సురేష్ కుమార్, సీపీఎం నాయకులు బోనగిరి లింగయ్య, చిట్యాల శంకర్, మక్సుద్, కల్లూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సంఘసేవకులు బోయిని లక్ష్మయ్య యాదవ్ 9వ వర్ధంతి సందర్భంగా

-రక్తదాన, ఉచిత వైద్య శిబిరం విజయవంతం బిఎల్ వై చారిటబుల్ ట్రస్ట్

-ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు



శేరిలింగంపల్లి, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్‌పేట్‌లో ఉన్న బిఎల్ వై హోమ్స్ వద్ద ప్రముఖ సంఘసేవకులు కీర్తిశేషులు బోయిని లక్ష్మయ్య యాదవ్ 9వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు, వైద్య సలహాలు అందించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితులలో గుండెపోటు లేదా ప్రమాదాలకు గురైన వ్యక్తుల ప్రాణాలను రక్షించేందుకు సీపీఆర్ ఎలా చేయాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఆర్ ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చో వైద్య నిపుణులు ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. బిఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు ప్రముఖ వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. బోయిని లక్ష్మయ్య యాదవ్ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బోయిని శ్రీకాంత్ యాదవ్, మల్లేష్ యాదవ్, రాజేష్ యాదవ్, నాగుల్ పటేల్, దివాన్ యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, శ్రీశైలం కురుమ, శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్, నాగులు పార్నంది, పాలెం శీను, సత్యనారాయణ రాజు, సురేష్ యాదవ్, రాజు ముదిరాజ్, శివ కురుమ, మహేష్ గౌడ్, ఆంజనేయులు చౌదరి, రామారావు, సుబ్బారావు తదితరులు, అనేక మంది వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



ఖమ్మం, మే-23:లోకల్ గైడ్ :పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు,ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట అవశేషాలను



కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట అవశేషాలను కాల్చినపుడు హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు.పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కొత్తపల్లిలో అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



మిడ్జిల్ మే 23(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా చేపడుతున్న అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. గ్రామాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ పనులు పూర్తయితే గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తగ్గి ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె తెలిపారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగమ్మ శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారు, మాజీ ఎంపీటీసీ గౌస్ మాజీ సర్పంచ్ శారదవెంకటయ్య, గోదా కృష్ణ రాగుల రమేష్ పసుల శివ కోట్ల పర్వతాలు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో విజయవంతంగా ముగిసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం.

### ఆరు సాగు సంబంధిత అంశాల పై సుమారు రెండున్నర లక్షల మంది రైతులకు అవగాహన.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): వ్యవసాయ శాఖ సహకారం తో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏప్రియల్ 27 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శనివారం (నేటి తో) విజయవంతంగా ముగిసింది. 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా రఘునాథపాలెం రైతు వేదిక ద్వారా ఏప్రిల్ 27వ తేదీన లాంఛనంగా ప్రారంభించారు. నాలుగు వారాలుగా 32 జిల్లాలోని 1600 గ్రామాల్లో సుమారు 400 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, 1000 మంది విద్యార్థులు, సుమారు 600 మంది వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని సుమారు 2.50 లక్షల మంది రైతులని ప్రత్యక్షంగా కలిశారని వర్సిటీ ఉపకులపతి ప్రొ. అల్దాస్ జానయ్య తెలిపారు.. తక్కువ యూరియా వాడి, సాగు ఖర్చు తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడాలని అవసరం మేరకే రసాయనాలని వాడాలని సూచించడం జరిగింది. పంట మార్పిడి విధానాలని అనుసరించాలని, మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాల నే సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. సాగు నీటిని ఆదా చేయాలని, సేంద్రియ సాగు పద్ధతులని పాటించి ఆరోగ్య కరమైన ఆహారాన్ని పండించి మానవ ఆరోగ్యాన్ని కాపాడాలనే అంశాలపై ఈ కార్యక్రమం లో రైతులకు అవగాహన కలిపించారు. ఏప్రియల్ 27 వ తేదీ నుంచి నేటి వరకూ జరిగిన ఈ కార్యక్రమం లో వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లా లోని పదర గ్రామం రైతు వేదిక లో ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల ముగింపు కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సి హెచ్ విద్యాసాగర్ , డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సి హెచ్ . వేణుగోపాల రెడ్డి లతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైబరాబాద్ షీ టీమ్స్ డికాయ్ ఆపరేషన్లు..24 మంది పట్టివేత




సైబరాబాద్, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ షీ టీమ్స్ గత వారం మొత్తం 102 డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి, ప్రజా ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న 24 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిపై 30 చిన్న కేసులు నమోదు చేసి, మరికొందరికి కౌన్సెలింగ్ నిర్వహించారు. మహిళల నుండి వివిధ మార్గాలలో వచ్చిన 20 ఫిర్యాదులను స్వీకరించి చర్యలు చేపట్టారు. సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఒక వ్యభిచార నిరోధక చట్టం కేసులో ఒక బాధితురాలిని రక్షించి, ఒక నిందితుడిని అరెస్ట్ చేసింది. మరో జువెనైల్ జస్టిస్ చట్టం కేసులో ఇద్దరు బాలురను రక్షించి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, మహిళా సాధికారత కేంద్రాల ద్వారా 35 కుటుంబాలను తిరిగి కలిపే ప్రయత్నాలు విజయవంతంగా నిర్వహించారు. అలాగే అవగాహన కార్యక్రమాల భాగంగా మహిళల భద్రత, సైబర్ మోసాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సోషల్ మీడియా వేధింపులు తదితర అంశాలపై 2378 మందికి అవగాహన కల్పించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో "మెరుగైన ఆరోగ్యకరమైన రేపటి కోసం సంభాషణ" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం మే 19న హెచ్‌ఎస్‌బీసీ క్యాంపస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు భద్రత విభాగం డీసీపీ కె.సృజన కమ్యూనిటీ పోలీసింగ్, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ అవగాహనపై మాట్లాడారు. హెచ్‌ఎస్‌బీసీ ప్రతినిధి మమత మదిరెడ్డి ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, కార్యాలయ సంక్షేమంపై వివరించారు. ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవీద్ కార్పొరేట్లు, పోలీసుల మధ్య భాగస్వామ్యం అవసరాన్ని వివరించగా, భౌతిక భద్రత నిపుణుడు దేవేంద్ర తారే అత్యవసర పరిస్థితులలో భద్రత చర్యలపై సూచనలు చేశారు. ఎస్‌సీఎస్‌సీ డైరెక్టర్ రష్మి సంస్థ చేపడుతున్న భద్రతా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు వ్యక్తిగత భద్రత, మానసిక ఆరోగ్యం, కార్యాలయ రక్షణ, సమాజ బాధ్యత వంటి అంశాలపై చురుకుగా చర్చించారు.

# రైతులను నిలువునా దోస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కామన్ రకం పేరుతో 20 రూపాయల కోత

## బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల ఆరోపణ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 23(లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్, రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ఎక్కడ లేని విధంగా ఒక పెద్దపల్లి నియోజకవర్గం లోనే రైతులను నిలువునా దోస్తునారని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పారుపల్లి గుణపతి, హనుమాల బాపూరావు, మైలారం నారాయణలు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రైతులను ఆదుకుంటున్నామని గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని ఆధారాలతో సహా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిరూపిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగతంగా అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని ఇది వారికి మంచి పద్ధతి కాదని అన్నారు. మక్కలు వడ్లు రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తున్నామని చెప్పుతున్న నాయకులు సూపర్ ఫైన్ వడ్లకు 23 69 ఇవ్వాల్సి ఉండగా అధికారులు మిల్లర్లు కుమ్మక్కై అన్ని వడ్లను కామన్ రకంగా కొనుగోలు చేస్తూ 20 రూపాయలు కటింగ్ చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని అన్నారు. లక్షల కింటల్లో వడ్లు కొనుగోలు చేసిన ప్రభుత్వం 20 రూపాయల డబ్బు ఎవరి జేబులోకి వెళుతుందో చెప్పాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో గతంలో మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధికి శిలాఫలకాలు వేసుకుంటూ ఊరు నిండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. శిలాఫలకాలే తప్ప అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. ప్రస్తుత గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, దాసరి మనోహర్ రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరైనది కాదని గతంలో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు తాసిల్దార్ సంతకం సైతం ఫోర్జరీ చేసిన చరిత్ర తనదని పోచమ్మ కుంటను కబ్జా చేశాడని గోదాములలో 300 మంది హమాలీల వద్ద కమిషన్లు తీసుకున్న చరిత్ర ఆయనకు ఉందని ఆరోపించారు. హమాలీలను దోచుకున్న వ్యక్తి అభివృద్ధి ప్రదాత పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. వీటితోపాటు సొంత గౌడ కులస్తుల నుండి బ్రాండ్ షాపుల పేరు మీద 9 లక్షల రూపాయలు 71 మంది వద్ద వసూలు చేసి ఎవరికి లాభాలు ఇవ్వకుండా కనీసం వారు ఇచ్చిన తొమ్మిది లక్షలు ఇవ్వకుండా ఐదు నుండి ఆరు లక్షలు ఇస్తూ ఇప్పటికీ అనేకమందికి డబ్బులు ఇవ్వని చరిత్ర అని అన్నారు. బ్రాండ్ షాప్ లో దాచుకున్న డబ్బులు 6 కోట్ల 30 లక్షలు ఉన్నాయన్నారు. సర్పంచ్ గా ఉన్న సమయంలో 26 లక్షల రూపాయల స్కాం జరిగిందని పేర్కొన్నారు. నీరుకుల రోడ్డులో గల అయ్యప్ప గుడిలో 80 లక్షల రూపాయలు వసూలు చేసి దాసుకున్నారని అలాగే ప్రత్యేక అధికారి పాలనలో గ్రామపంచాయతీలో 30 మంది నుండి 50 వేల రూపాయలు వసూలు చేసి గ్రామపంచాయతీలో ఉద్యోగస్తులుగా నియమించాడని 26 లక్షల రూపాయల గ్రామపంచాయతీ సొమ్మును స్కామ్ చేశాడని ఆరోపించారు. ఇవే కాక ఇంకా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తి కేవలం ఎమ్మెల్యే మెప్పుకోసం తన గ్రంథాలయ చైర్మన్ పదవిని కాపాడుకోవడం కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ప్రజలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. ఇకముందు మచ్చలేని నాయకుడు దాసరి మనోహర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తాను చేసిన తప్పులను పత్రికాముఖంగా వెల్లడించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని శాస్త్రి నగర్ అయ్యప్ప దేవాలయంలో తడిబట్ట స్థానంతో నిరూపిస్తామని నీవు నీతివంతుడివని నిరూపించుకుంటావా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కూకట్ల గోపి, నాయకులు పసిడ్ల సంపత్,తిప్పారపు దయాకర్, గందే మల్లికార్జున్, పోల్సాని శ్రీనివాస్, మహమ్మద్ రఫీక్, ఎండి వహీద్, కాంపల్లి రాజు,చొప్పరి అరుణ్ కుమార్, ఆరెపల్లి సర్వేశ్, రాకేష్, లతోపాటు పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాతృమూర్తి మూల సరోజన మృతి





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 23 (లోకల్ గైడ్ తెలంగాణ)ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాతృమూర్తి మూల సరోజన అనారోగ్యం కారణంగా మరణించడంతో వారి స్వగ్రామం అయిన కోమిర గ్రామానికి వెళ్లి వారి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అంతక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాల పై అవగాహన






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 23: నిజామాబాద్ జిల్లాలోని నక్కలగుట్టపల్లి గ్రామాన్ని రాష్ట్ర వయోజన విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏ. పురుషోత్తం శనివారం ఉదయం సందర్శించారు. గ్రామస్తులందరూ ఉపాధి హామీ పనులకు హాజరైన సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉల్లాస్ - అమ్మకు అక్షరమాల కార్యక్రమం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా నక్కలగుట్టపల్లి గ్రామాన్ని 100 రోజుల్లో 100% అక్షరాస్యత సాధించే లక్ష్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక సర్పంచ్ దేవుసింగ్ సంకల్పం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తాము ఆర్థికంగా ఎదగడానికి వృత్తి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. వారి విజ్ఞప్తిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ అక్షరాస్యులై, సాధికారత సాధించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

# క్రికెట్ అకాడమీ నూతన వేదిక ప్రారంభించనున్న ఎమ్మెల్యే



బెల్లంపల్లి లోకల్ గైడ్.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో మురళీ మెమోరియల్ క్రికెటర్ అకాడమీ నూతన వేదికను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోమవారం ప్రారంభించనున్నారు.గత సంవత్సరంకాలం నుండి ఈ అకాడమీని బెల్లంపల్లిలో నిర్వహిస్తున్నారు.అయితే ప్రస్తుత స్థలం ఇరుకుగా ఉండడంతో నూతన స్థలాన్ని ఎంపిక చేసుకొని ఈ అకాడమీలో శిక్షణ పొందే క్రీడాకారులకు మంచి సౌకర్యాలను కల్పించడానికి నిర్వాహకులు నిర్ణయించారు.గతంలో నిర్వహించిన పాత స్థలంలో అనేక మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన అకాడమీ వారు వివిధ ప్రాంతాలలో జరిగే టోర్నమెంట్లలో కూడా విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి ఈ ప్రాంతానికి పేరు తీసుకువచ్చేలా ప్రయత్నించారు.ప్రస్తుతం నూతనంగా ఏర్పాటు చేస్తున్న అకాడమీ వేదిక చాలా విశాలంగా ఉండడంతో క్రీడాకారులు మంచి శిక్షణ పొందడానికి అవకాశం ఏర్పడిందని క్రికెట్ అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు.

# మారుతి సుజుకి పవన్ మోటార్స్ నందు ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మే 23.( లోకల్ గైడ్).మారుతి సుజుకి పవన్ మోటార్స్ నందు జన హృదయ నేత తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలుడ సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు ,పెద్దలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకల పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి , సీఈఓ రవిరెడ్డి జీఎం నాగమణి సుధాకర్ ఘనం గా నిర్వహించారు .ఈ సందర్భంగా కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి లో భాగంగా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అనేక రహదారులు వేయించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా నల్లగొండ ప్రజలకు సేవలు చేసిన వెంకటరెడ్డి ని దేవుడు దీవించాలని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షించారు. పవన్ మోటార్స్ ఉద్యోగస్తులు వేడుకల్లో పాల్గొని కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మనస్ఫూర్తిగా హృదయపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# నార్సింగి పోలీసుల చాకచక్యంతో వేధింపుల కేసును ఛేదించించిన పోలీసులు

### -అల్కాపూర్ టౌన్‌షిప్‌లో మహిళపై


### అసభ్య ప్రవర్తన, సీసీటీవీ ఆధారంగా నిందితుడి పట్టివేత



సైబరాబాద్, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ వేధింపుల కేసును నార్సింగి పోలీసులు విజయవంతంగా ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. 2026 మే19న బాధిత మహిళ నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, 2026 మే 14న రాత్రి సుమారు 1:30 గంటల సమయంలో అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని సమీప ప్లే స్కూల్ నుండి తన రెండు సంవత్సరాల ఆరు నెలల చిన్నారిని తీసుకుని ఇంటికి వెళ్తుండగా, గుర్తు తెలియని వ్యక్తి ఆమెను ప్రధాన రహదారి నుంచి వెంబడించాడు. అనంతరం వెనుక నుంచి ఆమె దుస్తులను పైకి లాగుతూ అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో బాధితురాలు గట్టిగా అరవడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో బిఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 78, 79 కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఘటనకు సంబంధించిన సీసీటీవీ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, విస్తృతంగా దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన నిందితుడిని వడ్డే నాగరాజు (26)గా గుర్తించారు. ఇతడు ప్రస్తుతం గండిపేట్ మండలం పుప్పాలగూడలో నివాసం ఉంటుండగా, స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం చాకలిపల్లి గ్రామంగా పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో నిందితుడికి గతంలో ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదని, ఇలాంటి ఘటనలలో కూడా పాల్గొనలేదని వెల్లడైంది.

# కేశంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ కు శుభాకాంక్షలు

### షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ యువ నాయకులు జాంగారి రవి మరియు పార్టీ నాయకులు



(లోకల్ గైడ్ షాద్ నగర్)కేశంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన , కాంగ్రెస్ పార్టీ యువ నేత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, పోమల్ పల్లి మాజీ ఉప సర్పంచ్, యువ న్యాయవాది,ఆత్మీయులు, పెద్దలు అన్మగల్ల రమేష్ అన్న కు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కర్ణకర్ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జాంగారి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేందర్,సీనియర్ నేత జాంగారి జంగయ్య, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేశంపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్మగల్ల రమేష్ కు షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఒక మాదిగ బిడ్డకు అవకాశం కల్పించి పదవికి ఎంపిక చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి కి కేశంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ నేత జాంగారి రవి కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేసిన రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు నరసింహారెడ్డి

గత అధ్యక్షుల పనితీరు వల్లనే కాంగ్రెస్ పార్టీ ఘన విజయం..

పాత అధ్యక్షులు ఆదర్శంగా పనిచేయండి..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు



( లోకల్ గైడ్ షాద్ నగర్)శంకరన్న లాంటి అంకితభావం కలిగిన వ్యక్తి మీకు అండగా ఉన్నాడు.. ఆయన అండతో శక్తివంతంగా పని చేయండి.. కాంగ్రెస్ పార్టీ మరింత విస్తరించండి.. తెలంగాణలో ఓటు చోరీ ద్వారా కుట్రలకు కోరుకుంటున్నా బిజెపి ఆటలు సాగనివ్వకండి.. గత అధ్యక్షుల పనితీరుతో కాంగ్రెస్ గెలిచింది.. మీ పనితీరుతో కాంగ్రెస్ ను మరోసారి నిలబెట్టండి.. అని రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు నరసింహారెడ్డి కోరారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ అధ్యక్షులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి ఆయన నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక విధి విధానం ప్రకారం ముందుకు వెళ్లే కాంగ్రెస్ పార్టీలో నాలుగేళ్లకు ఓసారి అధ్యక్షులను మార్చాలని నిర్ణయం జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ గారికి, రాహుల్ గాంధీని తీసుకున్నారని, ఆ ప్రకారమే రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వైసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుల ఎంపిక మున్సిపాలిటీలు, మండలాల వారీగా జరిగిందని వెల్లడించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేశారని ప్రశంసించారు. పార్టీ భారాన్ని మొత్తం మోసే శక్తి ఆయనకు ఉన్నప్పటికీ కొంత అధ్యక్షులు కూడా ఆయనకు అండగా ఉండి పార్టీని ముందుకు నడపాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే నాటికన్నా నేడు తీవ్ర ఒత్తిడి పార్టీ మీద ఉందని గుర్తు చేశారు. గత అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకపాత్ర



పోషించాలని ప్రశంసించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బిజెపి సర్ కార్యక్రమం ద్వారా తమ వ్యతిరేక ఓట్లను తొలగించేందుకు చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్టీ ద్వారా బిఎల్ఓ లను తయారు చేయడం జరిగిందని, ప్రతి అంశాన్ని పరిశీలించి ఓటు చోరీ అడ్డుకోగలిగితేనే రేపటి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎక్కడ పెద్ద కార్యక్రమం జరిగిన ముందుండి స్పందించే నాయకుడు వీర్లపల్లి శంకర్ అని ప్రశంసించారు. ఆయన పూర్తిస్థాయిలో నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టారని, మండల అధ్యక్షులు మెరుగ్గా పనిచేసే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు . సమర్థవంతంగా పనిచేసే పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

### అధ్యక్షులు పార్టీ ప్రతిష్టను నిలబెట్టాలి..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు గ్రామాల నుంచి మొదలుకొని పట్టణాల వరకు పార్టీ ప్రతిష్టను నిలబెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో అధ్యక్షులుగా ఎన్నికైన నాయకులు గత ప్రభుత్వంతో సమర్థవంతంగా పోరాడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించాలని ప్రశంసించారు. వారి అడుగుజాడల్లో నేను నడుస్తూ కొత్త అధ్యక్షులు కూడా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి షాద్ నగర్ నియోజకవర్గానికి అధికారంలో లేని రోజుల్లో నుంచి ఎంతో అండగా ఉన్నారని ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన అందిస్తున్న సేవలు పార్టీ ప్రతిష్టను ఇనుమడింపజేస్తున్నాయని అన్నారు. నూతన అధ్యక్షులను ప్రకటించేందుకు ఇక్కడికి వచ్చిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

### అధ్యక్షుల నియామకం సంపూర్ణం..

షాద్ నగర్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, ఆరు మండలాలకు సంబంధించిన అధ్యక్షుల ఎంపిక నియామకం విజయవంతంగా పూర్తయింది. షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, మిగతా మండలాల అధ్యక్షులకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల సాధనకై పార్టీలకు అతీతంగా తరలిరావాలి

-- 'చలో హైదరాబాద్' కరపత్రాల విడుదల

గిరిజన నేత రూప్లా నాయక్ పిలుపు



( లోకల్ గైడ్ షాద్ నగర్)గిరిజన హక్కుల సాధనే ధ్యేయంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "చలో హైదరాబాద్" గిరిజన మహా ధర్నాను విజయవంతం చేయాలని గిరిజన నేత రూప్లా నాయక్ పిలుపునిచ్చారు. శనివారం కేశంపేట మండల కేంద్రంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రూప్లా నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల న్యాయమైన హక్కుల సాధన కోసం రాజకీయ పార్టీలను పక్కన పెట్టి, అందరూ ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకు అతీతంగా గిరిజన సమాజమంతా తరలివచ్చి ఈ మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండలం లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జేర్పుల రాజు నాయక్, వీరేందర్ నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ దిప్లా నాయక్, భిక్య నాయక్, రమేష్ నాయక్, జీవా నాయక్, వార్డు సభ్యులు రమేష్ నాయక్, ఎమ్. రమేష్ నాయక్, మోహన్ నాయక్, అయోధ్య శ్రీనివాస్, పరశురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని అగ్రస్థానంలో నిలపా



లోకల్ గైడ్' ఖమ్మంఏదులాపురం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని అగ్రస్థానంలో నిలపాలి, పార్టీ నమ్మకాన్ని నిలబెట్టాలని ఎంపీ ఆర్ రఘురాంరెడ్డి అన్నారు. శనివారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన బానోత్ కిషోర్ నాయక్ ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం సమష్టిగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎంపీ సూచించారు. పట్టణ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు. బానోత్ కిషోర్ మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తల సహకారంతో ప్రజాసేవలో ముందుంటానన్నారు. పట్టణ అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ కొప్పుల చంద్రశేఖర్, టెలికాం డైరెక్టర్ రంజిత్ నాయక్, కిషన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం కీలకం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యం

పర్యాటక వారోత్సవాల్లో భాగంగా టూరిజం కిట్ ప్రారంభం

పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు



ఖమ్మం, మే-23:లోకల్ గైడ్ :పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టూరిజం కిట్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్ని టూరిజం కిట్‌ను విడుదల చేసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సహజసిద్ధమైన పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పర్యాటక వారోత్సవాలు దోహద పడతాయని అన్నారు. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, పర్యాటక రంగం ద్వారా ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు పర్యాటక రంగ అభివృద్ధే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ టి. సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏఈ నరేష్ నాయక్, ఖమ్మం టూరిజం సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, యువత, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటా.. కొందుర్గు మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి..

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని, కార్యకర్తల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని కొందుర్గుకు మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియామక పత్రం అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని జనాల్లోకి తీసుకువెళ్లి ప్రజల్లో పార్టీ ప్రచారాన్ని విస్తృతం చేస్తానని హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు నరసింహారెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణారెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

## వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, మే 23:లోకల్ గైడ్ :ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు.అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మిట్ట కంకల్ గ్రామంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

-పూజా కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్



పూడూరు, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పూడూరు మండలం మిట్ట కంకల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బేరి ఆంజనేయులు యాదవ్, లక్ష్మీ యాదవ్, బేరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..బేరి కుటుంబ పూర్వీకుల ఇలవేల్పు దేవత అయిన వాగు ఎల్లవ్వ అమ్మవారు తరతరాలుగా తమ కుటుంబాన్ని, గ్రామ ప్రజలను కాపాడుతూ చల్లని దీవెనలు అందిస్తున్నారని తెలిపారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తే అన్ని ఆపదల నుంచి రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఐక్యమత్యంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావుల గోపాల్, మాజీ సర్పంచ్ మొర్రి శ్యాంకుమార్, ఉప సర్పంచ్ మొర్రి బందయ్య, వార్డ్ మెంబర్లు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, బేరి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు అమ్మవారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు స్వీకరించారు.

## ప్రకృతి వ్యవసాయం పై రైతులు మొగ్గు చూపాలి కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట మే 23:రైతులు ఒకే రకమైన వరి, పత్తి పంటలు సాగు చేయకుండా కూరగాయలు, ఆయిల్ ఫామ్ తోటలు, పండ్ల తోటల సాగుపై మొగ్గు చూపాలని, అలాగే ప్రకృతి వ్యవసాయం చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. శనివారం మక్తల్ మండలం లోని జక్లేర్ గ్రామ సమీపం లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో గ్రామ భారతి సత్య దర్శనం సహకారంతో ప్రకృతి వ్యవసాయం పై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది రైతులు ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి చూపుతున్నారని, ఇది శుభ సూచకం అన్నారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక స్కీమ్ ప్రవేశ పెట్టిందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వ పరంగా సహకరిస్తాం అని ఆమె చెప్పారు. మార్కెటింగ్ చాలా ముఖ్యమని, బ్లాక్, బ్రౌన్ రైస్ ప్రొడక్షన్, ఆర్గానిక్ ఫామ్ లను సింగిల్ బ్రాండ్ మీద తీసుకు వెళ్ళేందుకు అందరి సహకారం అవసరం అన్నారు. అలాగే ఎఫ్. పీ. ఓ, ఎస్ హెచ్ జీల ద్వారా మార్కెటింగ్ లింక్ అవసరమని తెలిపారు. ఆర్గానిక్ ట్యాగ్ తో విక్రయించడానికి పెద్ద పెద్ద మార్కెట్ల లింక్ ఉండాలన్నారు. ప్రకృతి వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏర్పాటు కు, ఫౌండేషన్ సభ్యులు అడిగిన వాటికి ప్రభుత్వ పరంగా తన వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, ఫౌండేషన్ సభ్యులు సత్య నారాయణ, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో యువతకు ఉపాధి బాట

31 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట మే 23:ప్రజాపాలన-ప్రగతి ప్రణాళి కలో భాగంగా నారాయణ పేట జిల్లాకు చెందిన 31 మంది యువతీ యువకు లకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, యువజన క్రీడా వారోత్సవాలను పుర స్కరించుకొని 6వ రోజున జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 1వ తేదీన మహబూ బ్ నగర్ వేదికగా జరిగిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాల కు ఎంపికైన నారాయణపేట జిల్లా అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆర్డర్ కాపీ లను అందజేసి అభినందిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. తగిన అర్హత, నైపుణ్యాలు కలిగిన స్థానిక యువతీ యువకులకు రాబోయే రోజుల్లో జిల్లా యంత్రాంగం సహాయం చేయడానికి సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు. జీవితంలో అనుకున్నది సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు. 20 ఏళ్ల తర్వాత మనం ఎలా ఉండాలని అనుకుంటామో అందుకోసం ఈ రోజు మనం ఏం చేయాలో తెలుసుకోవాలని సూచించారు. ఉద్యోగం చిన్నదా పెద్దదా అని కాకుండా ఇష్టంతో పని చేయాలని అప్పుడే అనుకున్నది సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్ శెట్టి డి.పి.ఆర్.ఓ.రషీద్, ఉద్యోగాలు సాధించిన యువత తదితరులు పాల్గొన్నారు.

## వస్క్యులర్ సర్జరీలో పేట వాసికి గోల్డ్ మెడల్



నారాయణపేట మే 23: నారాయణ పేట పట్టణానికి చెందిన వసంత రావు కమలాబాయి కుమారుడు డాక్టర్ మహేష్ వస్క్యులర్ సర్జరీలో గోల్డ్ మెడల్ అందు కున్నారు . ఈ మెడల్ ను శనివారం దిల్లీలో అందు కున్నారు .దాంతో మహేష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. మహేష్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మున్సిపల్ మాజీ వైస్ నందు నామాజీ అభినందించారు.

# బంగారు వ్యాపారులపై తప్పుడు ప్రచారం దుర్మార్గం.

- వ్యాపారులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు.
- అనుమతి లేకుండా ఫోటోలు తీసి బెదిరింపులు.
- బంగారం వ్యాపారుల పరువుకు భంగం కలిగిస్తున్న తప్పుడు ప్రచారం.
- తక్షణమే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్వర్ణకారుల డిమాండ్.



లోకల్ గైడ్/తాండూర్: తాండూరు పట్టణంలో బంగారం వ్యాపారులపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తూ బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వ్యాపారస్తులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు, శనివారం తాండూర్ పట్టణంలోని బంగారు వ్యాపారుల యూనియన్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఈనెల 16వ తేదీన ఓ పత్రికలో తమ పైన తప్పుడు కథనం ప్రచురించారని ఆరోపించారు. ఈ క్రమంలో సదరు వ్యక్తికి సంబంధించిన మరో రిపోర్టర్ మా అనుమతి లేకుండా దుకాణంలోకి ప్రవేశించి ఫోటోలు తీసుకున్నాడని, ఎందుకు అలా తీస్తున్నావ్ అని అడిగితే దురుసుగా మాట్లాడారని అన్నారు. శుక్రవారం అదే వ్యక్తి తన సహచరుడు అజిత్ వైక్వాడ్ వద్దకు వెళ్లి అక్కడ కూడా ఫోటోలు తీసినట్లు పేర్కొన్నారు.దీనిపై అనుమానం కలగడంతో వ్యాపార ప్రముఖుడు శెట్టి రమేష్ వద్దకు తీసుకెళ్లి వివరాలు అడగగా దురుసుగా సమాధానం ఇచ్చినట్లు ఆరోపించారు. గతంలో కూడా ఇలాంటి వ్యక్తి స్వర్ణకారులు, బంగారం వ్యాపారులను కించపరిచే విధంగా ఓ పత్రికలో వ్యాసం ప్రచురించాడని బాధితులు తెలిపారు. ప్రస్తుతం వచ్చిన వ్యక్తి, గతంలో వ్యాసం ప్రచురించిన వ్యక్తి ఒకరేనని అనుమానం వ్యక్తం చేశారు.వ్యాపారులను బ్లాక్‌మెయిల్ చేస్తూ అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, తప్పుడు ప్రచారంతో వారి పరువుకు భంగం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యాపారులు పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల కళ్ల ల్లో ఆనందం...

## ల్యాండ్ ఆక్వేషన్ కు 100 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

భూములు కోల్పోయిన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో జమైన డబ్బులు ..

రిజర్వాయర్ల నిర్మాణంలో, కెనాల్స్, లిఫ్ట్ ఇరిగేషన్లు.

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ...




వనపర్తి లోకల్ గైడ్ మే 23 :(అంబటి స్వామి ప్రతినిధి):రిజర్వాయర్ల కోసం భూములు కొల్పోయిన అన్నదా తలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం మంజూరు చేయ డంతో అన్నదాతల కళ్ల లో ఆనందం వెల్లువిరిసింది .రిజర్వాయర్ల నిర్మాణం కోసం భూములు కొల్పోయిన రైతులకు నష్ట పరిహారం కింద ప్రభుత్వం 100 కోట్లు మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూములు కోల్పోయిన అన్నదాతలను కాంగ్రెస్ ప్రభుత్వం హక్కున చేర్చుకుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో భూములు కోల్పోయి నష్టపరిహారం అందక నానా ఇబ్బందులు ఎదుర్కొన్న బాధిత అన్నదాతలందరినీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుందని ఆయన తెలిపారు. గణప సముద్రం, కర్నే తాండ లిఫ్ట్, బండరాయిపాకుల, కొంకలపల్లిలతో పాటు పలు కెనాల నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారాన్ని మంజూరు చేసిందని ఆయన వెల్లడించారు . కేవలం కాగితాల పైన అభివృద్ధి చూపిన గత పాలకులు అన్నదాతల అవస్థలను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఘనప సముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతన్నలకు గత ప్రభుత్వం సూచించిన నష్టపరిహారం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలు అధికంగా నష్టపరిహారాన్ని మంజూరు చేసి అన్నదాతలను ఆదుకుందని ఆయన స్పష్టం చేశారు. ఉన్న భూములు కోల్పోయి ప్రభుత్వం మంజూరు చేసే నష్టపరిహారం కోసమే ఎంతో కాలం నుంచి అన్న దాతలు ఎదురు చూస్తున్నారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించి తమ బాధలు తీర్చిందన్నారు . దీంతో అన్నదాతలు ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## యువత స్వయం వారి కాళ్లపై వారు నిలబడేందుకు

## ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రాధాన్యత ఇస్తుంది .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మే 23 (లోకల్ గైడ్) యువత స్వయం వారి కాళ్లపై వారు నిలబడేందుకు ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రాధాన్యత ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా చేపట్టిన యువజన వారోత్సవంలో యువతకు ప్రభుత్వం విస్తృత అవకాశాలు కల్పించిందని అన్నారు . శనివారం ఉదయాదిత్య భవన్ లో సీఎం కప్ క్రీడలలో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసి,జాబ్ మేళాలో ఎంపికైన యువతకు నియమకాపు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో 25 నుంచి 30 ఏళ్ల మధ్య యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని, యువతే దేశానికి గొప్ప వనరు అని అన్నారు. యువత స్వయం సమృద్ధిగా నిలబడేందుకు ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం పెంచే ఉద్దేశంతో”ఫిట్ తెలంగాణ “కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.నల్గొండలో న్యాక్ సెంటర్,సెట్విన్ సెంటర్ ఇందిరా మహిళా శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు కెరీర్ మరియు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. వ్యాపారం ప్రారంభించాలనుకునే యువతకు ఎంఎస్ఎంఈ ద్వారా రూ.1 కోటి నుంచి రూ.5 కోట్ల వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.యువత సమాజ అవసరాలను అర్థం చేసుకుని నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా ఫైనాన్స్ డిసిప్లిన్ అవసరమని, ఎంత పొదుపు చేశాం, ఎంత ఖర్చు చేశాం అనే విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, చాటింగ్ వంటి వాటిపై సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగంలో ఉన్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.అనంతరం సీఎం కప్ క్రీడలలో రాష్ట్ర స్థాయిలో తొలి స్థానం సాధించిన హాకీ జట్టును కలెక్టర్ అభినందించారు. అలాగే కిక్ బాక్సింగ్, అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్ తదితర క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,అదనపు ఎస్పీ రమేష్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ,కోచ్ శంభు లింగం వివిధ కోచ్ లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# పదోన్నతుల తోపాటు బాధ్యతలు పెరుగుతాయి వరంగల్ పోలీస్ కమిషనర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే23(లోకల్ గైడ్ న్యూస్):పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన బి. రాజేందర్ ప్రసాద్, కే రమణ చారి శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అధికారులు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సీపీ చేతుల మీదుగా పదోన్నతి చిహ్నాన్ని యూనిఫారంపై అలంకరించారు

## మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## వన మహోత్సవంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటేలక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ఆద్వర్యంలో మొక్కలు నాటే లక్ష్యంపై జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, పలు శాఖలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టబోయే పర్యావరణ వారం గురించి అడిగి తెలుసుకున్నారు.జూన్ 1వ తేదీ నుంచి ప్లాంటేషన్ చేయడానికి సిద్ధంగా ఉండాలని, స్థలాల గుర్తింపు చేసి ఉంచాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలని, మియావాకి ప్లాంటేషన్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్థలాల గుర్తించి.. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారుజిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటి స్థానంలో ఇప్పుడు వన మహోత్సవంలో భాగంగా నాటాలని పిలుపు నిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల లక్ష్యాలు ఇలా ఉన్నాయి. గ్రామీణ అభివృద్ధి శాఖకు 5,70,000, సిరిసిల్ల మున్సిపాలిటీకి 1,00,000, అటవీ శాఖకు 75,000, వేములవాడ మున్సిపాలిటీకి 50,000, వ్యవసాయ శాఖకు 25,000, ఎక్సైజ్ శాఖకు 20,000ఉద్యానవన, నీటి పారుదల శాఖ 15,000 వేల చొప్పున, విద్యా శాఖ కు 10,000, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖకు 4,000 చొప్పున, వైద్య ఆరోగ్య శాఖకు 2,000, పరిశ్రమల శాఖకు 1,000, మైనింగ్ శాఖకు 200.. మొత్తం 8,91,200 గా లక్ష్యాన్ని నిర్ణయించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఈవో జగన్ మోహన్ రెడ్డి, డీపీఓ షర్ఫుద్దీన్, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:తంగళ్లపల్లి మండలం పాపాయిపల్లి, లక్ష్మీపూర్, చింతలఠాణా, చీర్లవంచ, గోపాల్ రావుపల్లి అలాగే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు.. ఎంత తరలించారు.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేయాలని సూచించారు. వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.ధాన్యం లోడింగ్, మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పరిశీలనలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత, ఏపీఎం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరీంనగర్‌లో గతంలో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా అభ్యర్థులకు విప్ ఆది శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం జాబ్ మేళాలను నిర్వహిస్తోందని, ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో గ్రూప్-1, ఉపాధ్యాయ నియామకాలు సహా పలు ఉద్యోగ నియామక ప్రక్రియలు చేపట్టామని మరిన్ని ఉద్యోగ నియామకాలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని వారి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామని, పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు అందిస్తున్నామని, యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## యువత అవకాశాలను అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:జిల్లాలోని యువత అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం సమృద్ధితో ముందుకు సాగాలని, తమలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి ఉద్యోగాలు పొందే స్థాయి నుండి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా ఉద్యోగ సాధన అనే అంశంతో జిల్లా కేంద్రంలోని కె కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత కేవలం విద్యార్హతలతోనే కాకుండా నైపుణ్యాలతో కూడిన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, శిక్షణ సంస్థలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే యువత భవిష్యత్తు మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాలో నిర్వహించడం జరిగిందని, యువతకు ఉపాధి కల్పించడం కోసం మన జిల్లాలో కూడా జాబ్ మేళా నిర్వహించడానికి యంత్రంగం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వం యువత కోసం అనేక ఉపాధి, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందని, వాటి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలను యువత ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లాలో యువత అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన [illegible] వంటి సంస్థలు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్వయం ఉపాధి, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ పరిజ్ఞానం వంటి అంశాలలో శిక్షణ పొందడం ద్వారా యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఎస్పీ మహేష్ బి గితె మాట్లాడుతూ.. యువత జీవితంలో క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ఎంతో ముఖ్యమన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి పనిచేస్తే విజయాన్ని తప్పకుండా సాధించవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ప్రస్తుత కాలంలో యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.జాబ్ మేళాలో 25 వివిధ ప్రైవేట్ కంపెనీలు, శిక్షణ సంస్థల ప్రతినిధులు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్వ్యూ లలో పలు కంపెనీల్లో ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం హనుమంతు, సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, యువజన, క్రీడా శాఖ అధికారి రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మైనారిటీ శాఖ అధికారి భారతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, తహసీల్దార్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్, ఐఏఎస్

హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ ఎస్ లోకేష్ కుమార్ ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంపై శనివారం హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీ ఎస్ లోకేష్ కుమార్ ఐఏఎస్ అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు రెవెన్యూ లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారుసమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, సబ్ రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులపై టెలీ కాన్ఫరెన్స్

పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర రవాణా, ఆర్ ಡ బి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శనివారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, పూర్తయిన భూ సేకరణకు సంబంధించిన అంశాలు, క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులను ఆయన జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు రాజేందర్ రెడ్డి, కె.ఎస్.బి. కుమారి, రైల్వే అధికారి మూర్తి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు వాహనాల సంఖ్యను పెంచాలి

## లోడింగ్, అన్ లోడింగ్ మరింత వేగంగా చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ:జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరం ఉన్న చోట వాహనాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారి ని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని ఆదేశించారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## రీయింబర్స్‌మెంట్ బకాయిల నిరసన దీక్షకు బీసీ విద్యార్థి సంఘాల మద్దతు



పెద్దపల్లి, మే 23: (లోకల్ గైడ్ )యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్తా చేపట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు రాష్ట్ర బీసీ విద్యార్థి జనరల్ సెక్రటరీ పి. హరి కృష్ణ యాదవ్ మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.13,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు జీవో నెంబర్ 7ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో రాకేష్ దత్తా నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని శనివారం సందర్శించిన పి. హరి కృష్ణ యాదవ్ విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో పేద, బీసీ మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్య కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారుతున్నాయని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని ఆయన హెచ్చరించారు. విద్య హక్కును కాపాడే దిశగా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో రాజం సున్షిత్, గణేష్ వెల్పుల, రాజు కుక్క, వంశీ కుక్క తదితరులు పాల్గొని విద్యార్థులకు మద్దతు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ బాధితులకు సకాలంలో న్యాయం అందించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

అట్రాసిటీ కేసుల పరిహారం నిర్దేశిత గడువులోగా అందించాలి

సివిల్ రైట్స్ డేకు తహసీల్దార్, ఎస్సైలు తప్పనిసరిగా హాజరు కావాలి

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పెండింగ్ కేసుల్లో సాక్ష్యాధారాల సమర్పణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



పెద్దపల్లి, మే-23:(లోకల్ గైడ్ )ఎస్సీ, ఎస్టీ బాధితులకు చట్టప్రకారం సకాలంలో న్యాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.శనివారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సమగ్రంగా సమీక్షించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసే పరిహారాన్ని మార్గదర్శకాల ప్రకారం నిర్దేశిత గడువులోగా విడుదల చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. పరిహారానికి సంబంధించిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు ప్రతి సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్సైలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కార్పొరేట్ కళాశాలల వంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యావకాశాలను పొందాలని కలెక్టర్ తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల్లో నిబంధనల ప్రకారం అవసరమైన సాక్ష్యాధారాలను కోర్టులకు సమర్పించి బాధితులకు చట్టబద్ధమైన న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, పెద్దపల్లి మరియు రామగుండం డీసీపీ, ఏసీపీలు, పెద్దపల్లి మరియు మంథని ఆర్డీవోలు, డీఎస్సీడీవో రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఆర్ అండ్ బీ ఈఈ, ఏడి మైన్స్, జిల్లా ఉపాధి అధికారి, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి రాజగోపాల్, డీవీఎంసీ సభ్యులు కవ్వంపల్లి సతీష్, దావు రమేష్, జాది ప్రభాకర్, పార్సా విజయ్ కుమార్, ఎరుగురాల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్ ' ఖమ్మంచెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం.అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి..పోలీస్ కమిషనర్ సునీల్ దత్అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కల్లూరు డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సరిహద్దు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేసే వాహనాలపై (ట్రాక్టర్లు, టిప్పర్లు) చట్టపరమైన కేసులు నమోదు చేసి సీజ్ చేయాలన్నారు. గంజాయి రవాణాను అడ్డుకోవడానికి స్థానిక పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అదేవిదంగా రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు లేదా మిల్లులకు తరలకుండా గోదాములు, వాహనాలపై నిఘా పెంచి, కఠినమైన కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నాన్-బైలబుల్ కేసులు పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు.పండుగల సమయంలో చట్టవిరుద్ధంగా పశువుల రవాణా, వధింపులు జరగకుండా జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల విస్తృత తనిఖీలు చేయన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం చాల కీలకమన్నారు.సమావేశంలో ఏసీపీ వసుంధర యాదవ్, ఏసీపీ సాంబరాజు, ఇన్స్పెక్టర్ శ్రీహరి, ముత్తులింగం, సర్వయ్య, ఎస్సై లు పాల్గొన్నారు.

## భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా గడువులోగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మే 23 .(లోకల్ గైడ్) భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను తెలిపారు.శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండిరాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంపై హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్, అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు రెవెన్యూ లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.అనంతరంకలెక్టర్.మాట్లాడుతూప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఈ సవరణలు ఉంటాయని పేర్కొన్నారు. అంతకుముందు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నా మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మే 28 నాటికి మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు.రెవెన్యూ



రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.వీడియో. కాన్ఫరెన్స్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ పాల్గొన్నారు

## సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే భక్తులకు భద్రాచలం నుంచి ప్రత్యేక బస్సు




భద్రాచలం : లోకల్ గైడ్ :భూపాలపల్లి జిల్లాలో నిర్వహించబడుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం భద్రాచలం డిపో నుంచి ప్రత్యేక డీలక్స్ బస్సు ఏర్పాటు చేసినట్లు భద్రాచలం డిపో మేనేజర్ పి. జంగయ్య తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు ఈ నెల 27వ తేదీ బుధవారం రాత్రి 10 గంటలకు భద్రాచలం బస్ స్టాండ్ నుంచి బయలుదేరనుంది. గురువారం ఉదయం పుష్కర స్నానం అనంతరం తిరుగు ప్రయాణం ప్రారంభించి మధ్యాహ్నం 12 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. టికెట్ ధరలు పెద్దలకు రూ.1000, పిల్లలకు రూ.600గా నిర్ణయించినట్లు తెలిపారు. సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9553990399, 9390612253ను సంప్రదించాలని సూచించారు.

## జన గణన ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ),మే 23 : ప్రాధాన్యతతో కూడిన జన గణన ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జన గణనలో భాగంగా కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను కలెక్టర్ శనివారం సాయంత్రం నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గౌతంనగర్, ఆర్య నగర్ టెలికాం కాలనీలలో హౌస్ లిస్టింగ్ నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలన జరిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు గుర్తింపు కార్డులు ధరించారా లేదా అన్నది గమనించారు. వారు జన గణన విధులు నిర్వర్తిస్తున్న తీరును పరిశీలించి, ఇప్పటివరకు హౌజ్ లిస్టింగ్ ఎంత శాతం పూర్తయ్యింది తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వీయ గణన చేసుకున్న వారికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జన గణన కోసం వెళ్లే సమయంలో క్యూ.ఆర్ కోడ్ తో జారీ చేయబడిన ఐ.డీ కార్డును తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తప్పిదాలకు అవకాశం లేకుండా జాగ్రత్తగా జన గణన జరపాలని అన్నారు. జన గణనకు సంబంధించి ప్రగతిని తెలియజేస్తూ రోజువారీ నివేదికలు పంపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, సూపర్వైజర్లు హన్మాండ్లు, సాయిరాం, ఎన్యూమరేటర్లు భాగ్యలక్ష్మి, రాము తదితరులు ఉన్నారు.

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే23(లోకల్ గైడ్ న్యూస్):నేడు నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల నుండి ఐదు వందల మీటర్ల పరిధిలో నేటి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టాన్ని అనుసరించి గుమి కూడడం, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని ఎవరైనా ఈ ఉత్తరం అతిక్రమిస్తే చట్టపర చర్యలు తప్పవని సిపి తెలిపారు.

## టేకులగూడెం లో చెరువును తలపించిన మురుగు నీరు. ఆరోగ్యానికి హానికరంగా మారిన నీటి కాలువ...!!



వాజేడు, (లోకల్ గైడ్ తెలంగాణ) :- ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామపంచాయితీ లో డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది కరంగా మారిన కాలువ నీరు. పైన వాడుకున్న నిరంత ఒక చోట చేరడం తో చెరువును తలపిస్తుంది. దీని వళ్ళ విష సర్పలకు స్థవరాలుగా మారుతున్నాయని సదరు కుటుంబాలు వాపోతున్నాయి..నీళ్లు నిల్వ ఉండటం తో ఇంట్లోకి పాములు వస్తున్నాయని అంటున్నారు . ఆ మురుగు నీరు కారణంగా రోగాలు వచ్చే అవకాశం ఉంది.రాత్రిపూట బయటికి వెళ్ళటానికి భయంగా ఉందని ఎటువైపు నుండి ఏ పాము కాటువేస్థాయో అని భయపడుతున్నామని అన్నారు.దీని విషయం లో ఎన్నోసార్లు పంచాయితీ వారికీ చెపితే ఏమి పట్టించుకోవడం లేదని అందుకే మీడియా ముకంగా వారి బాధను వ్యక్త పరిచడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్లు నిల్వ ఉండకుండా పరిస్కారం చూడాలని సదరు కుటుంబాలు కోరుతున్నారు..

## ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా ముఠా అరెస్ట్

రూ.80 వేల విలువైన కాపర్ వైర్,రూ.20 వేల విలువైన ఏసీ ఔటర్,2 మోటార్ బైక్‌లు,3 సెల్‌ఫోన్లు స్వాధీనం




పెద్దపెల్లి జిల్లా, రామగిరి మండలం, మే,23: (లోకల్ గైడ్ )పంట పొలాల వద్ద, రోడ్ల వెంబడి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైరును చోరీ చేస్తున్న దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి తెలిపారు.శనివారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంథని సీఐ బొల్లపల్లి రాజు,రామగిరి ఎస్ఐలు తాడవేని శ్రీనివాస్,దివ్య మరియు సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.శనివారం మధ్యాహ్నం నమ్మదగిన సమాచారం మేరకు కల్వచర్ల మారుతీనగర్ హనుమాన్ ఆలయం వద్ద దొంగిలించిన వస్తువులను తరలిస్తుండగా సుల్తానాబాద్ మండలం దేవునిపల్లికి చెందిన శీర్ల లచ్చయ్య, మోటం దేవేందర్, మోటం జంపయ్య, మోటం అజయ్‌లను ఎస్ఐ తాడవేని శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వీరంతా దగ్గరి బంధువులని, ప్రస్తుతం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నారని చెప్పారు.వీరు ముఠాగా ఏర్పడి రామగిరి మండలం పన్నూరులోని జేఎన్‌టీయూ కళాశాల సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్, మంథనిలోని అయ్యగారు చెరువు కట్ట,కూచిరాజ్‌పల్లి, అక్కేపల్లి ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లు, సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్, అంతర్గాం మండలం కుందనపల్లి పంప్‌హౌస్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్, రామగిరి మండలం కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలోని ఏసీ ఔటర్ చోరీలకు పాల్పడినట్లు తెలిపారు.దొంగిలించిన రాగి వైర్,ఏసీ ఔటర్‌ను మోటార్ బైక్‌లపై తరలిస్తుండగా కల్వచర్ల హనుమాన్ ఆలయం వద్ద పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.80 వేల విలువైన కాపర్ వైర్,రూ.20 వేల విలువైన ఏసీ ఔటర్,2 మోటార్ బైక్‌లు,3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రామగిరి ఎస్ఐలు తాడవేని శ్రీనివాస్, దివ్య,సిబ్బంది అభిషేక్,రమేష్, రాజ్‌కుమార్‌లను డీసీపీ,ఏసీపీలు అభినందించారు.

## గిరిజన గ్రామాల్లో పర్యాటక అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ ఆదేశాలు



భద్రాచలం : లోకల్ గైడ్ :పర్యాటక శాఖ తరఫున గిరిజన ప్రాంతాల్లో పర్యాటకులు అధికంగా సందర్శించే గ్రామాలను గుర్తించి, అక్కడ పూర్తి స్థాయి పల్లె వాతావరణం ప్రతిబింబించేలా అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని పర్యాటక శాఖ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్లు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులతో "ధర్తీ జుగా" పథకం కింద గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టేలు అభివృద్ధి, ప్రాజెక్టుల అమలు, పర్యవేక్షణపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి ఎం, అడిషనల్ సెక్రటరీ సర్వేశ్వర్ రెడ్డి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాణి ప్రసాద్ మాట్లాడుతూ, గిరిజన గ్రామాల్లో పర్యాటకులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో వాటర్ ఫాల్స్, దేవాలయాలు, గిరిజన సంస్కృతి, హార్టికల్చర్, గిరిజనుల ఆర్ట్ డ క్రాఫ్ట్‌కు సంబంధించిన చిన్న తరహా పరిశ్రమలు ఉండేలా చూడాలని అన్నారు. పర్యాటకులు గ్రామాలను సందర్శించినప్పుడు జీవం ఉట్టిపడేలా ప్రజల ఆతిథ్యం, పరిశుభ్రత, గ్రామ శానిటేషన్ మెరుగ్గా ఉండాలని పేర్కొన్నారు. నిరుద్యోగ గిరిజన యువతకు పర్యాటక స్థలాలపై అవగాహన కల్పించి, టూరిస్టు గైడ్‌లుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ మేరకు సంబంధిత ప్రతిపాదనలను ఈ నెల 28వ తేదీలోగా పర్యాటక శాఖకు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కారణంగా భద్రాచలానికి ప్రతిరోజూ భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారని తెలిపారు. జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలైన బెండలపాడు, కిన్నెరసాని, గోగులపూడి, బొజ్జిగుప్ప గ్రామాలను పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కంట్లం గ్రామంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ సమావేశం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : మండల పరిధిలోని కంట్లం గ్రామంలో శుక్రవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రామ కమిటీ సమావేశం మడకం ముత్యాలరావు అధ్యక్షతన జరిగింది. ?ఈ సమావేశానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ గ్రామ కమిటీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలు పేరుతో ప్రజలను వంచనకు గురి చేసిందని, రైతుబంధు అకౌంట్లలో జమ చేస్తానని హామీ ఇచ్చి విస్మరించిందని, అధికారం కోసం ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది అన్నారు. రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉక్కుల అశోక్ పై చర్యలు తీసుకోవాలి

---ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డికి జర్నలిస్టుల ఫిర్యాదు



ఇబ్రహీంపట్నం మే 23( లోకల్ గైడ్) జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసేలా, వారి వృత్తిని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉక్కుల అశోక్ అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పాత్రికేయులు శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సీఐ మద్ది మహేందర్ రెడ్డికి లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులపై ఆర్ ఎంపి డాక్టర్ ఉక్కుల అశోక్ అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపులో పోస్టు పెడుతూ.. తన వార్తలు ఎవరు రాయడం లేదని, జర్నలిస్ట్ లను ఉద్దేశపూర్వకంగా, తప్పుడు ఉద్దేశాలతో, నానా బూతులు తిడుతూ, అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న జర్నలిస్టుల ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల క్షేత్రస్థాయిలో పని చేసే విలేకరుల భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చండిశ్వర్, చెరుకూరి మల్లేష్, మొలుగు శ్రీనివాస్, హన్మంత్ సుదర్శన్, నల్లోల కిషన్, చక్రి గౌడ్, నరేందర్, బస్వాపురం దశరథ, బుగ్గ రాములు, చెనమోని గోపాల్, అలంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దౌర్జన్యంపై రజక సంఘం ఆగ్రహం.



లోకల్ గైడ్ /తాండూర్: వికారాబాద్ జిల్లా,పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో గత 15 రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన రజకుడి కిరాణా దుకాణం కూల్చివేత ఘటనపై రాష్ట్ర రజక సంఘం జేఏసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన చాకలి నరసింహులు చిన్న కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గత సర్పంచ్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వలేదనే కక్షతో గ్రామ సర్పంచ్ జేసీబీ సహాయంతో అతని దుకాణాన్ని పూర్తిగా కూల్చివేశారని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, శనివారం రజక సంఘం రాష్ట్ర జేఏసీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు లక్ష్మయ్య, రాములు ,కృష్ణ, ఆంజనేయులు మాట్లాడుతూ... రజక సామాజిక వర్గానికి చెందిన బలహీనుడి కిరాణా షాప్ పైన గ్రామ సర్పంచ్ దాడి చేయడం హేయమైన చర్య అని ఆగ్రహించారు. రజకులంటే ఒక ఇంటి ఆడపడుచు లాంటి వారు. అలాంటి వారిపై దాడి చేయడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. ఇది ముమ్మాటికి కక్షపూరితమైన చర్యని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో కూడా నర్సింలు ఇంటిపైన దాడి చేయడమే కాకుండా, విలువైన వస్తువులను ధ్వంసం చేసి అత్యాయత్నాన్ని కూడా పాల్పడ్డారని ఆరోపించారు. ఈ క్రమంలోనే కిరాణా డబ్బాను ధ్వంసం చేసి దుకాణంలో ఉన్న మొత్తం సరుకులను ధ్వంసం చేయడమే కాకుండా ఓ నిరుపేద కుటుంబం జీవనాధారం మీద దెబ్బ కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబంపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం గ్రామ సర్పంచ్ కు తగదని మండిపడ్డారు.అధికార దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచ్‌పై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నష్టపోయిన ఆస్తిని లెక్క కట్టి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు.కాగా గ్రామ ప్రజలకు సేవ చేయాల్సిన సర్పంచ్ ఈ విధంగా సామాన్య ప్రజలపై తాడులకు పాల్పడితే పేదోడు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. కావున బాధిత కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి. న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఒకవేళ బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా రజక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర జేఏసీ నాయకులు లక్ష్మయ్య, జిల్లా నాయకులు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, ఆంజనేయులు, తాండూర్ పట్టణ అధ్యక్షుడు రాజు, బాధ్యత కుటుంబ సభ్యులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎంపీ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం నేతలు



కుత్బుల్లాపూర్ మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి )అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దండుగుల మైసయ్య , జాతీయ కార్యదర్శి మక్కల శేఖర్ , జాతీయ యువజన అధ్యక్షులు డా. లోకేష్ వేముల కలిసి వేశీ నరేందర్ రెడ్డిని, రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొన్నారు.వడ్డెర కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్పొరేషన్‌కు వెంటనే నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసాము. అదేవిధంగా వడ్డెర సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని బలంగా డిమాండ్ చేసాము.

## సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె ఉధృతం

-కొండాపూర్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ టూ వీలర్ ర్యాలీ-ధర్నా చౌక్ వద్ద ఆందోళన

-మద్దతు తెలిపిన ప్రముఖ బిల్డర్..బలరాం యాదవ్



హైదరాబాద్, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సెంట్రింగ్ కార్మికులకు సరైన గౌరవం, భద్రత, జీవనోపాధికి తగిన పారితోషికం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె శనివారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు తక్షణమే స్పందించాలని కోరుతూ కొండాపూర్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం భారీ టూ వీలర్ ర్యాలీ నిర్వహించారు. సెంట్రింగ్ పనులకు ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లు కార్మికుల జీవన వ్యయాలకు సరిపోవడం లేదని, అందువల్ల సెంట్రింగ్ రేటును కనీసం రూ.51 వరకు పెంచాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణ రంగంలో ఎన్నో ప్రమాదాలు ఎదుర్కొంటున్న కార్మికులకు ఆరోగ్య భద్రత అత్యవసరమని పేర్కొంటూ ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా నిర్మాణ ప్రాంగణాలలో తరచూ జరుగుతున్న సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో 2026 మే16 నుండి రాష్ట్రవ్యాప్తంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్లు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. సమ్మెలో భాగంగా శనివారం కొండాపూర్ యూనియన్‌కు చెందిన సుమారు 200 మంది కాంట్రాక్టర్లు టూ వీలర్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ధర్నా చౌక్‌కు చేరుకుని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కొండాపూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సామ ఎల్లారెడ్డి మాట్లాడుతూ..సెంట్రింగ్ కార్మికులు నిర్మాణ రంగానికి వెన్నెముకలాంటివారు. కానీ వారి సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. రేట్లు పెంచకపోవడంతో పాటు కనీస భద్రతా సౌకర్యాలు కూడా లేకపోవడం బాధాకరం. మా న్యాయమైన కోరికలు నెరవేరే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ బిల్డర్ బలరాం యాదవ్ మాట్లాడుతూ..సెంట్రింగ్ కార్మికులు నిర్మాణ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. కార్మికులకు తగిన గౌరవం, భద్రత, సరైన పారితోషికం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ సమ్మెకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. శనివారం జరిగిన సమావేశంలో సమ్మెను మరో వారం రోజుల పాటు కొనసాగించాలని తీర్మానించి నట్లు నాయకులు వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సెంట్రింగ్ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల జీవనోపాధి, భద్రత, సామాజిక రక్షణ కోసం ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ అధ్యక్ష కార్యదర్శులు, సెంట్రింగ్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్ హీరాలాల్

-50 కేజీలా బియ్యం వితరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 23 : సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామనికి చెందిన గుగులోత్ భూలి ఇటీవల అనారోగ్యం తో మరణించడం జరిగింది. శనివారం నాడు భూలి దశ దిన కార్యక్రమంనాకు భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మానవత్వం తో తన వంతు సహాయంగా 50 కేజీ ల బియ్యం వితరణగా అందజేయడం జరిగింది.అలాగే ఆ కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గుగులోత్ భిక్కులాల్ , వార్డ్ సభ్యులు తేజవత్ భూలి , గుగులోత్ మహేష్ , గుగులోత్ నాగేశ్వరావు , పంచాయతీ సిబ్బంది గుగులోత్ రాందాస్ , బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యం.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రాకేష్ కుమార్ పుప్పాల నియామకం




కుత్బుల్లాపూర్ మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి): కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా మజ్దూర్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రాకేష్ కుమార్ పుప్పాల నియమితులయ్యారు. జాతీయ కమిటీ ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపింది. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ నియామకం కీలకమని నాయకులు పేర్కొన్నారు.కార్మిక సంఘాల చట్టం కింద నమోదై, దేశవ్యాప్తంగా కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న భారతీయ జనతా మజ్దూర్ సెల్, ఉద్యోగులు మరియు కార్మికులకు న్యాయం జరిగేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో సంస్థను మరింత విస్తరించేందుకు, కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు రాకేష్ కుమార్ పుప్పాల సేవలు ఉపయోగపడతాయని జాతీయ నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా మాట్లాడిన రాకేష్ కుమార్ పుప్పాల, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు అర్నాబ్ ఛటర్జీ, ఉపాధ్యక్షుడు అర్మాన్ గంగూలీ, జాతీయ కార్యదర్శి ప్రశాంత్ కుమార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సంస్థను గ్రామ స్థాయి వరకు విస్తరించి ప్రతి కార్మికుడికి అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.తన కుటుంబం నుంచి వచ్చిన సేవా భావం, దేశభక్తి తనకు ప్రేరణగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. సమాజం కోసం అంకితభావంతో పనిచేసిన తన తండ్రి రాజేందర్, అలాగే క్రమశిక్షణతో ప్రజాసేవ చేసిన తన మామ శివరాజ్ సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.

## దుందుభీ వాగు లో హిటాచిలను సీజ్ చేసిన మండల అధికారులు







మిడ్జిల్ మే 23(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులోని గైరన్ భూములలో సర్వేనెంబర్ 80 లో 6 ఎకరాలు సర్వేనెంబర్ 88లో 1:33 గుంటలు సర్వేనెంబర్ 95లో 2:21 గుంటలు సర్వేనెంబర్ 97 లో 7:35 గుంటలు మరియు నదీనాల 16 ఎకరాలు ప్రభుత్వ భూములలో శనివారం అక్రమంగా ఇసుక తరలించడానికి ఏర్పాటు చేసుకున్న హిటాచిలను మిడ్జిల్ మండల తాసిల్దార్ గంగాపురం రాఘవేందర్ రెడ్డి ఎస్సై శ్రీనివాస్ ఆర్ఐ అంబికాలు సీజ్ చేశారు. భారతీయ జనతా పార్టీ తరఫున మరియు మండల రైతాంగం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.



(లోకల్ గైడ్ ): గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ప్రాంగణంలో శనివారం "డెస్టినేషన్ తెలంగాణ -- రోడ్ అహెడ్" పేరిట నిర్వహించిన ప్రతిష్టాత్మక పర్యాటక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ '99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పర్యాటక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ సదస్సును నిర్వహించారు.రాష్ట్రంలోని పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని, ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకోసం కొత్త పర్యాటక పాలసీని తీసుకువచ్చామన్నారు.పర్యాటక రంగంపై పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు, యాజమాన్యాలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతిపాదనలతో పాటు డీపీఆర్ లను సమర్పిస్తే ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో భాగంగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుందన్నారు. నూతన పర్యాటక విధానంలో భాగంగా అన్ని రకాల ప్రోత్సాహకాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. నిరర్థకంగా ఉన్న ఆస్తులను పర్యాటక అవసరాల కోసం దీర్ఘకాలిక లీజు పద్ధతిలో కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. దీని ద్వారా పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణ ఎంతో సులభతరం అవుతుందన్నారు. పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణలో ఆసక్తి గలవారు కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రతిపాదనలతో రావాలని కోరారు. ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' ప్రకటనలు జారీ చేయనుందన్నారు. దీని ద్వారా ఎంపికైన సంస్థలకు డిజైన్లు, ప్రాజెక్ట్ అంచనాల వ్యయాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. కొన్ని పర్యాటక ప్రాంతాల్లో కనీస అవసరాలైన తాగునీరు, రెస్ట్ రూమ్స్ (టాయిలెట్స్), వసతి గృహాలు, రెస్టారెంట్లు కూడా లేవని, వీటిని అధిగమించేందుకు మౌలిక వసతులు, మొబైల్ గ్లాస్ హౌస్‌లు, కాన్వాస్ టెంట్లు వంటి ఆధునిక వసతుల ఏర్పాటుకు ప్రైవేట్ వ్యక్తులు ముందుకు రావాలని, అందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారుపర్యాటక రంగం కేవలం వినోదం మాత్రమే కాదని, ఇది రాష్ట్ర, దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే కీలకమైన రంగమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన చిన్న దేశాలు పర్యాటకంపైనే ఆధారపడి ఉన్నాయని ఉదాహరించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం మనందరి సమిష్టి బాధ్యత అన్నారు. పర్యాటక రంగం వృద్ధి చెందితేనే అనుబంధ పరిశ్రమలు లాభపడటమేకాకుండా యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దేశ, విదేశీ పర్యాటకలను ఆకర్షించేలా రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే భువనగిరి కోటలో రోప్‌వే వంటి పర్యాటక ఆకర్షణలపై దృష్టి సారించామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, టీజీటీడీసీ పటుల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రజింత్ నాయక్, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, పురావస్తు శాఖ డైరెక్టర్ ప్రొ. అర్జున రావు, రామోజీ ఫిల్మ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ ఏ. విశ్వంభర రావు, ఎక్స్‌పీరియం పార్క్ చైర్మన్ రామడుగు రామ్ దేవ్ రావు, ప్రగతి రిసార్ట్స్ చైర్మన్ జీబీకే రావు, వేద కుమార్, అలంకృత రిసార్ట్స్ ఎండీ ఆదిత్య దీన్ దయాల్, తదితరులు పాల్గొన్నారు.



## వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్

-రూ.45 తులాల బంగారు ఆభరణాలు బాధితులకు అప్పగించిన

-ఏసిపి సిహెచ్ వై శ్రీనివాస్ కుమార్



సైబరాబాద్, మే 23 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు మండల్లా శివ అలియాస్ ఎర్ర శివను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న సుమారు 45 తులాల బంగారు ఆభరణాలను కోర్టు అనుమతితో బాధితులకు అప్పగించారు. అమీన్‌పూర్ పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి, మండల్లా శివ అలియాస్ ఎర్ర శివ (32) స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం రామ్ నాయక్ తండా. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మీర్‌పేట్ పరిధిలో భూపేష్ గుప్తా కాలనీలో నివాసం ఉంటున్నాడు. జీవనోపాధి కోసం సుమారు 18 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు వచ్చిన అతడు తాపీ మేస్త్రి వద్ద కూలీ పనులు చేసేవాడు. భార్య మల్లేశ్వరి, ముగ్గురు పిల్లలతో కలిసి అద్దె ఇంటిలో నివసిస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడిన నిందితుడు కూలీ పనుల ద్వారా వచ్చే ఆదాయం సరిపోక దొంగతనాల బాట పట్టినట్లు పోలీసులు తెలిపారు. మల్కాజిగిరి, సైబరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ లలో ఇతనిపై మొత్తం 24 కేసులు నమోదయ్యాయి. అందులో మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో 12 కేసులు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 3 కేసులు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 9 కేసులు ఉన్నాయి. గతంలో కూడా పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లు వెల్లడైంది. ఈ ఏడాది ఏప్రిల్ రెండో వారంలో అమీన్‌పూర్, బందం కొమ్ము ప్రాంతాలలో అర్ధరాత్రి వేళ తాళం వేసి ఉన్న ఇళ్లలోకి రాడ్ సహాయంతో చొరబడి, బీరువాల తాళాలు పగులగొట్టి డైమండ్, బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు విచారణలో తేలింది. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం మూడు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడిని 2026 మే16న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో భాగంగా స్వాధీనం చేసుకున్న సుమారు 45 తులాల బంగారు ఆభరణాలను కోర్టు అనుమతితో శుక్రవారం మీడియా సమక్షంలో రామచంద్రపురం ఏసీపీ సిహెచ్. వై.శ్రీనివాస్ కుమార్ బాధితులు వెంకటరమణ, భవానీ దంపతులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ పి.నరేష్, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జి.సత్యనారాయణ తో పాటు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్,వడదెబ్బతో ఒకరు మృతి.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 23 (లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ మున్సిపల్ ఆరవ వార్డు సుభాష్ నగర్ కు చెందిన న్యాతరి మొండయ్య (76) వడదెబ్బతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొండయ్య ఇంటిలోనే ఉంటూ తీవ్ర ఎండ వేడిమి తట్టుకోలేకుండా, వడదెబ్బతో మృతి చెందినట్లు కుమారుడు మహేష్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మొండయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కాగా కుల పెద్దమనిషి మొండయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## 2026 పాలిసెట్ ఫలితాలలో త్రివేణి విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు



లోకల్ గైడ్' ఖమ్మం:ఈరోజు విడుదలైన తెలంగాణ పాలిసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయకేతనం ఎగుర వేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలియజేస్తూ విజేతలకు అభినందనలు తెలియజేశారు.వీరిలో సాయి దీక్షిత్ 120మార్కులకు గాను 118మార్కులతో రాష్ట్రస్థాయి 35వ ర్యాంక్,114 మార్కులతో గోపాలకృష్ణ 116 వ ర్యాంక్ ,హేమంత్ పవన్ కుమార్ 111 మార్కులతో 282వ ర్యాంక్, హరిచందన 110 మార్కులతో334 ర్యాంక్, రోహిత్ కృష్ణ 113మార్కులతో 441 ర్యాంక్ , హర్షవర్ధన్ 105 మార్కులతో 779 వ ర్యాంక్, ధీరజ్ 110 మార్కులతో 843వ ర్యాంక్‌లి,సాధించారు. ఈ ఫలితాలలో 100 పైన మార్కులు సాధించిన విద్యార్థుల 8 మంది, 90 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 16 మంది 5000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 20 మంది ఉన్నారని తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో అత్యున్నత ఫలితాలను సాధించగలిగెలా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా పాలిసెట్ లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు స్వీట్స్ తినిపించి పుష్ప గుచ్చం ఇచ్చి సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం...




జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

లోకల్ గైడ్' ఖమ్మం:యువత ప్రతిభకు అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంజాబ్ మేళాలో ఎంపికైన 618 మంది అభ్యర్థులకు ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేతకంఫర్ట్ జోన్ నుంచి బయటకు వస్తేనే విజయాలు సాధిస్తాం99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్‌ఖమ్మం, ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా "ఉద్యోగ సాధన -- కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమం జాబ్ మేళా క్రింద ఎంపికైన 618 మంది అభ్యర్థులకు జాబ్‌మేళా ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేశారు. అలాగే సీఎం కప్- 2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన 72 మంది యువ క్రిడాకారులను సన్మానించారు. మొత్తం 433 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూగతంలో సాధారణంగా కుటుంబాల్లో క్రీడలకు అంతగా ప్రోత్సాహం ఉండేది కాదని, ప్రస్తుతం సానియా మీర్జా, తిలక్ వర్మ వంటి యువత క్రీడల్లో రాణిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ప్రస్తుతం క్రికెట్ మాత్రమే కాకుండా అనేక క్రీడల్లో యువత ప్రతిభ కనబరుస్తోందని, ఇటీవల ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో కూడా పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు.ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా సుమారు 50 వేల కోట్ల సంపద సంపాదించి నప్పటికీ ఆరోగ్య సమస్యలతో చిన్న వయసులోనే మరణించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాను అన్ని చోట్ల పెట్టుబడులు పెట్టానని, కానీ ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టలేదని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. సంపద కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా క్రీడలు అందిస్తాయని అన్నారు.ఖమ్మం జిల్లా క్రీడల్లో ఎప్పుడూ ముందంజ లో ఉంటుందని, ఇక్కడ మంచి మౌళిక వసతులు ఉన్నాయని, కోచ్‌లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. క్రీడల్లో విజయాలు సాధించాలంటే శరీరాన్ని దేవాలయంలా భావించి సరైన పోషకాహారం తీసుకోవాలని గాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టితే దీర్ఘకాలం క్రీడల్లో కొనసాగవచ్చని సూచించారు.ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, కొందరికి మేధస్సు, కొందరికి సంగీతం, నృత్యం, మరికొందరికి క్రీడల్లో ప్రతిభ ఉంటుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని యువతకు సూచించారు.ఉద్యోగాలు సాధించిన యువతకు ఇది మొదటి అడుగు మాత్రమేనని, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చిన్న స్థాయి ఉద్యోగంతో ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయికి ఎదిగిన యువత ఉదాహరణలు తమకు తెలిసి ఉన్నాయని, కృషి, పట్టుదలతో మంచి భవిష్యత్తు సాధించవచ్చని యువతకు ప్రోత్సాహం ఇచ్చారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు. జాబ్‌మేళాలో 618 మంది ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి పతక విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ప్రతి విజయం జీవితంలో ఒక మైలురాయిగా నిలవాలని, అది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. యువత అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి, కోచ్ లు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\